## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హ(జ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ

بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్
**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్
తెలుగు వార పత్రిక
The Weekly BADAR Qadian Telugu

సంపుటి 3
సంచిక 19
వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in
10 మే 2018, 23 షహబాన్ 1439 హి.ఖ, 10 హి(జ్రత్ 1397, హి.శ,

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا
كُتِبَ عَلَيْكُمُ الصِّيَامُ
كَمَا كُتِبَ عَلَى الَّذِيْنَ مِنْ قَبْلِكُمْ
لَعَلَّكُمْ تَتَّقُوْنَ ۝

“ ఓ విశ్వాసులారా! మీరు ధార్మికులు కావలేయునని మీ కంటే పూర్వమున్న వారికి విధించబడినట్లే మీకును ఉపవాస నియమము విధించబడినది. ” **(బ(ఖహ్ :184)**

**నేను ఎంతో ముందుచూపుతో మీకు తెలుపునదేమనగా, సర్వశక్తి వంతుడైన అల్లాహ్ వాగ్దానములు సత్యమైనవి. రాబోవు రోజులు కూడ వచ్చినట్లుగానే నాకు గోచరిస్తున్నవి..... నా ఇంటి నలుగోడల మధ్య ఉన్నటు వంటి స్వచ్ఛమైన (ప్రజలు ఈ మరణ వ్యాది నుండి సురక్షితముగా ఉంటారు అనునదే నా సత్యమునకు నిదర్శనము. అంతేగాకా నా జమాఅత్ (ప్రజలు ప్లేగ్ వ్యాది నుండి రక్షించబడుదురు. వారిలో ఉన్నటువంటి సు:ఖ శాంతులు ఇతర వర్గీయులలో మరెక్కడా కనిపించవు.**

**ఉపదేశము: హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

నేను ఎంతో ముందుచూపుతో మీకు తెలుపునదేమనగా, సర్వశక్తి వంతుడైన అల్లాహ్ వాగ్దానములు సత్యమైనవి. రాబోవు రోజులు కూడ వచ్చినట్లుగానే నాకు గోచరిస్తున్నవి. ఏ విధముగానైన ప్రజలను ఈ ప్లేగ్ వ్యాది నుండి కాపాడాలని మన ఆంగ్లేయ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదనే విషయం కూడ నాకు కూడ అర్థమైనది. ఒకవేళ ఈ ప్లేగ్ వ్యాది నుండి కాపాడుటకు ఈ టీకాలు కాకుండా మరేదైన అధునాతనమైన మందులు వెలుగులోకి వచ్చినచో ఈ ప్రభుత్వం వాటిని కూడ సంతోషముగా ఆహ్వానిస్తుంది. ఈ క్రమములో అల్లాహ్ తాలా నాకు తెల్పిన విధానం కూడ ఈ ప్రభుత్వ విధానలకు భిన్నమైనది కాదు. ఈ భయంకరమైన వ్యాదిని గూర్చిన భవిష్యవాణి నా రచనలో భాగమైన బరాహీనే అహ్మదియ్యాలో గత 20 సంవత్సారాలుగా పొందు పర్చబడింది. ఆ సమయంలో ఈ జమాఅత్‌కు అనేక శుభములు కలుగునని కూడ అందులో గలదు. ఇందుకోసం బరాహీనే అహ్మదియ్య పుట 518, 519లను చూడవచ్చును. ఇదియే గాకుండా అల్లాహ్ తాలా ముందు అతని అవతారుని ముందు ఎలాంటి ప్రాధాన్యతను ప్రదర్శించని మరియు నా నాలుగు గోడల మధ్య ఉన్నటువంటి స్వచ్ఛమైన జనులను ఈ ప్లేగ్ వ్యాది నుండి రక్షించెదనని ఎంతో బలముగా అల్లాహ్ తాలా నాకు భవిష్యవాణి రూపంలో తెలిపెను. ప్రత్యేకించి, ఇతరుల కన్న ఈ జమాఅత్‌పై అతడు చాలా ప్రత్యేక అనుగ్రహమును చూపును. ఒకవేళ ఒకరి విశ్వాసం బలహీనముగా ఉండి లేదా మరేదైన చేయరాని పని చేసినచో లేకా అతని మరణం నిర్ణయించి ఉన్నచో లేదా మరేవైన ఇతర కారణముల అల్లాహ్ తాలా దృష్టిలో ఉండి, పొరపాటున ఈ జమాఅత్ సభ్యులలో ఒకరిద్దరు ప్లేగ్ వ్యాదికి గురి అయి మృతి చెందినచో ఈ మరణంలు లేక్కింపులోకి రావు. ఎందుకనగా ఫలితములో అధిక శాతంను చూడడం జరుగుతుంది. ప్రభుత్వం కూడ ప్రత్యేకముగా పరిశీలించి చూసి ఇచ్చిన నివేదిక కూడ ఇందుకు అనుగుణముగానే ఉన్నది. అనగా టీకా వేయించుకున్నవారు ఇతరుల కన్న తక్కువగా చనిపోతారు. ఏ విధముగానైతే ఒకటి రెండు మరణాలు టీకా విలువలను తగ్గించలేవో అదే విధముగా ఈ సంకేతములో ఇతర ప్రాంతాల కన్న ఖాదియాన్‌లో చాలా తక్కువగా ప్లేగ్ వ్యాది ప్రభావం ఉండును. లేదా ఈ జమాఅత్ సభ్యులలో అక్కడక్కడ ఒకరిద్దరు మృతి చెందినచో ఈ భవిష్యవాణి విలువకూడ ఏ మాత్రం తగ్గదు. అల్లాహ్ తాలా పవిత్ర వాక్కుల నుండి వెలువడిన ఈ పదాలను నిబంధనలను అనుసరించి భవిష్యవాణి రూపంలో పొందుపర్చడం జరిగింది. ఆకాశ సంభాషణల పట్ల ముందుగానే హేళన చేయడం వివేకవంతుడి లక్షణం కాదు. ఇవి దేవుని వాక్కులు గాని జోతిష్యుని మాటలు కాదు. ఇది తేజస్సుభరితమైన చెలిమ నుండి వెలువడినది కాని అంధాకారపు కోణాలలో నుండి కాదు. ఇది ప్లేగ్ వ్యాదిని సృష్టించి, దానిని రూపుమాపు శక్తి గల సృష్టికర్త వాక్కు. టీకాలు వేయించుకున్న వారి కన్న ఎక్కువ ఆరోగ్యముగా, సురక్షితముగా ఈ ప్రజలు ఉండడానికి గల కారణమేమిటని మన ప్రభుత్వం కూడ ఆ సమయంలో నిరభ్యంతరముగా ఆశ్చర్యమును వ్యక్తపర్చును. ఈ భవిష్యవాణిని గౌరవించును. వాస్తవానికి గత 20 నుండి 22 సంవత్సరాలుగా ప్రాచుర్యం పొందిన ఈ భవిష్యవాణి ఒకవేళ వెలుగులోకి రానిచో నేను దేవుని నుండి వచ్చినవాడిని కాదని స్వీకరించెదనని మీకు నిజముగా తెల్పుచున్నాను. నా ఇంటి నలుగోడల మధ్య ఉన్నటు వంటి స్వచ్ఛమైన ప్రజలు ఈ మరణ వ్యాది నుండి సురక్షితముగా ఉంటారు అనునదే నా సత్యమునకు నిదర్శనము. అంతేగాకా నా జమాఅత్ ప్రజలు ప్లేగ్ వ్యాది నుండి రక్షించబడుదురు. వారిలో ఉన్నటువంటి సు:ఖ శాంతులు ఇతర వర్గీయులలో మరెక్కడా కనిపించవు. ఖాదియాన్‌లో వినాశనంను సృష్టించు ప్లేగ్ వ్యాది వ్యాపించదు. కేవలం నామ మాత్రముగానే ఆనవాళ్ళు కనిపించవచ్చును. ఈ ప్రజల హృదయాలు నిష్కల్మషముగా ఉన్నచో ఎంత భాగుండును. సృష్టికర్తకు భయపడినచో అందరు రక్షించబడుదురు. ఎందుకనగా ధార్మిక విభేదాల వలన ప్రపంచములో ఎవరిని శిక్షించడం జరుగదు. వారికి తగిన శిక్షలు పరలోకమునందు ఉండును. ప్రపంచములో కేవలం దుష్టత్వము, దురాచారములు, మితిమీరిన పాపముల వలనే శిక్షింప బడుదురు. మసీహ్ మౌవూద్ కాలంలో ప్లేగ్ వ్యాది వ్యాపించునని పవిత్ర ఖుర్ఆన్‌లోనే గాకుండా తౌరాత్‌కు చెందిన కొన్ని పత్రాలలో స్పష్టముగా గలదు. హ(జ్రత్ మసీహ్ అలైహిస్సలాం కూడ ఇంజీల్‌లో ఈ సంకేతమును ప్రస్తావించడం జరిగింది. ప్రవక్తలు చేసిన భవిష్యవాణి రద్దుచేయబడదు. మనము దేవుని వాగ్దానములను దృష్టియందుంచుకొని మానవ ప్రయత్నములు చేయడంను పూర్తిగా విరమించుకోవాలని కూడ గుర్తుంచుకోవాలి. ఫలితముగా దైవ సంకేతమును శత్రువులు ఇతరుల వైపు సూచించకుండా జాగ్రత పడవచ్చు. కాని ఒకవేళ అల్లాహ్ తాలా స్వయముగా ఏదేని ముందు జాగ్రత చర్య తెలిపినచో లేదా ఏదేని ఔషదమును సూచించినచో వాటిని అనుసరించడంలో ఎలాంటి అభ్యంతరము ఉండదు. ఎందుకనగా అది కూడ సంకేతమును ప్రదర్శించు సృష్టికర్తనుండే కనుక. ఒకవేళ మన జమాఅత్ సభ్యులలో నుండి ఒకరిద్దరు ఏదో తెలియని కారణం చేత మృతి చెందనిచో ఈ భవిష్యవాణి సత్యతకు కళంకము అంటునని ఎవరు కూడ ఆలోచించరాదు. ఎందుకనగా ఎవరైతే ఖడ్గంను చేత పట్టిరో వారిని ఖడ్గంతోనే హత మార్చమని పూర్వకాలంలో మూసా, యోషే, చివరికి మన మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను కూడ ఆదేశించడమైనది. ప్రవక్తల సత్యతకు ఇదొక చిహ్నాము. చివరికి వారికి ఒక గొప్ప విజయము చేకూరింది. వాస్తవానికి ఆ యుద్దాలలో దోషుల ఖడ్గములకు సత్యవంతులైన వారు కూడ ప్రాణాలు త్యాగము చేసేవారు. కాని చాలా తక్కువ సంఖ్యలో. ఇలాంటి చిన్నపాటి నష్టము వలన సంకేతమునకు ఎలాంటి భంగం వాటిల్లదు. కావున ఒకవేళ మన జమాఅత్ సభ్యులలో ఎవరైన ఏదేని ఇతర కారణాల వలన ఒకరిద్దరు ప్లేగు వ్యాదికి గురై మరణించినచో, అట్టి ప్లేగ్ వ్యాది వలన ఈ దైవ సంకేతానికి ఎలాంటి భంగం వాటిల్లదు.

**(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 3).**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# ఈదుల్ అజియా ప్రసంగము

ఈ సూక్తి త్యాగాలను గూర్చి తెలియజేయు సూక్తులలో ఒక సూక్తి. హజ్ వాస్తవికతను తెలియజేయు సూక్తులతో కలసి సూచించబడింది. ఎవరికైతె అల్లాహ్ తాలా సామర్థ్యములను ఇచ్చెనో వారు హజ్ చేసినను చేయకున్నను త్యాగము చేయుసామర్థ్యము ఉన్నందున ఈ రోజులలో తప్పకుండా త్యాగాలు చేయమని అల్లాహ్ తాలా ముసల్మానులను ఆదేశించడమైనది.

భయం, అభిమానం, గౌరవించడమే పరిపూర్ణ విజ్ఞానానికి మూలం. కావున ఎవరికైతే పరిపూర్ణ విజ్ఞానంను ఇవ్వడం జరుగుతుందో వారికే పూర్తి భయాన్ని, అభిమానాన్ని ఇవ్వడం జరిగింది. నిర్లక్ష్యం వలన కల్గు అన్ని రకాల పాపాల నుండి వారు కాపాడబడుతారు.” కావున అల్లాహ్ తాల పట్ల గల అభిమానం, అతని భయం, అతని స్థాయి, అతని ఉనికి మొ॥నవి విజ్ఞానాన్ని పెంచుతాయి. ఈ విజ్ఞానం పెరిగినప్పుడు మానవుడు అన్ని రకాల పాపాల నుండి దూరం ఉంటాడు. ఎందుకనగా అతనికి అల్లాహ్ తాలా యొక్క ఉనికిని గూర్చి పూర్తిగా అవగాహన కల్గుతుంది,

అల్లాహ్ తాలా ఎన్నో అత్యవసర ఆదేశాల కొరకు ఇస్లాం ధర్మశాస్త్రమును ఆదర్శముగా నిలిపెను. కావున తన పూర్తి శక్తి సామర్థ్యములతో, తన పూర్తి ఉనికితో అల్లాహ్ తాలా మార్గంలో అర్పించుకోవాలని మానవునికి అల్లాహ్ ఆదేశం గలదు. అందుకే బాహ్యాపరమైన త్యాగాలను కూడ ఈ స్థితికోసమే ఉదాహరణగా ఏర్పటుచేయడం జరిగింది.

అందుకే ఈ రెండు కలసి పరస్పరం ముందుకు వెళ్ళాలి. అందుకు బాహ్యాముగా చేయు ప్రార్థనలు, త్యాగాలు కూడ తమ నిష్టాపరత స్థాయిని పెంచునట్లుగా, తమ ఆత్మను సంస్కరించు కొనునట్లుగా, తమ హృదయమును పరిశుభ్ర పర్చుకొనునట్లుగా ఉండవలెనని అల్లాహ్ తాలా విశ్వాసులను ఆదేశించెను.

“ ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహివసల్లం ఏ విధానము చూపెనో, ఆ విధానము ద్వారా స్వచ్ఛమైన సంస్కరణ వైపు శ్రద్ధ చూపడం మన ప్రథమ బాధ్యత.”

దుఆలలో దైవమార్గములో బంధీలైన వారిని గుర్తుంచుకొనుము. అల్లాహ్ తాలా కోసం వారు ఖైదీలుగా జీవిస్తున్నారు. ధర్మమనకు ప్రపంచముపై ప్రాధాన్యత నివ్వడం వలన వారు ఈ త్యాగాలను చేయుచున్నారు. అల్లాహ్ తాలా వారిని త్వరగా విడిపించుగాకా!.

అల్లాహ్ ముస్లిం సమాజంకు తెలివి తేటలు ప్రసాదించాలని కూడ దుఆలు చేయగలరు. భక్తిపారవశ్యంను, హజ్ విశిష్టతలను , త్యాగాల వాస్తవికతను అర్థం చేసుకుంటూ నేటి కాలపు ఇమాం బైఅతలో చేరి అల్లాహ్ తాలా ప్రీతిని పొందువారు కావలెనని దుఆలు చేయగలరు.

**సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 02 సెప్టెంబర్ 2017 ( 02 తబూక్ 1396 హి.షు) తేదీన బైఅతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా ఈదుల్ ఫితర్.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.
صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

لَنْ يَّنَالَ اللّٰهَ لُحُوْمُهَا وَلَا دِمَآؤُهَا
وَلٰكِنْ يَّنَالُهُ التَّقْوٰى مِنْكُمْ ۭ كَذٰلِكَ
سَخَّرَهَا لَكُمْ لِتُكَبِّرُوا اللّٰهَ عَلٰى مَا
هَدٰىكُمْ ۭ وَبَشِّرِ الْمُحْسِنِيْنَ ۝

ఈ సూక్తి త్యాగాలను గూర్చి తెలియజేయు సూక్తులలో ఒక సూక్తి. హజ్ వాస్తవికతను తెలియజేయు సూక్తులతో కలసి సూచించబడింది. ఎవరికైతె అల్లాహ్ తాలా సామర్థ్యములను ఇచ్చెనో వారు హజ్ చేసినను చేయకున్నను త్యాగము చేయుసామర్థ్యము ఉన్నందున ఈ రోజులలో తప్పకుండా త్యాగాలు చేయమని అల్లాహ్ తాలా ముసల్మానులను ఆదేశించడమైనది. కావున ఆ ఆదేశమును అనుసరించే ప్రపంచములో ఉన్న కోట్లాది ముసల్మానులు హజ్ మరియు హజ్రత్ ఇబ్రహీం, హజ్రత్ ఇస్మాయిల్ అలైహిస్సలాముల జ్ఞాపకార్థం జరుపుకునే ఈ ఈదుల్ అజ్‌హా రోజున జంతువులను బలి ఇస్తారు. కాని కేవలం జంతువులను బలి ఇవ్వడం వలన మానవుడు దేవుని ప్రీతిని పొందుటకు అర్హుడు కాలేడు. వాస్తవానికి మీ హృదయాల పవిత్రత మరియు నిష్టాపరతలకే అల్లాహ్ తాలా విలువ నిచ్చునను విషయంవైపు అల్లాహ్ తాలా ఈ సూక్తిలో ఈ అంశం వైపు విశ్వాసులకు శ్రద్ధ కల్పించుచున్నాడు.

కావున ఒక విశ్వాసుడు నేను పండుగ రోజున ఇంత పెద్ద జంతువును. ఎంతో విలువైన జంతువును బలి ఇచ్చినాని సంతోషపడకూడదు. ఒకవేళ నిష్టాపరత లేకున్నచో, ఒకవేళ నీవు ఇచ్చే బలి నీ హృదయాన్ని పరిశుద్ధం చేయనిచో నీవు ఎంతో విలువైన జంతువును గాని చాలా లావుగా ఉన్న జంతువును బలి ఇచ్చిన కూడ అల్లాహ్ తాలా దృష్టిలో వాటికి ఎలాంటి ప్రాముఖ్యత లేదు. ఈ అంశంను గూర్చిన వాస్తవము, ఆంతర్యము, వివరణను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనేక సందర్భాలలో ఈ విధముగా తెలియజేసిరి. ఈ సందర్భమును ఉద్దేశించి నేను వారి (అ) కొన్ని ఉపదేశములను మీ ముందు ప్రస్తావించెదను.

ఇస్లాం పేరులోనే తన ఆత్మను పరిపూర్ణముగా అల్లాహ్ తాలా ప్రీతి కొరకు అతని పాదాలకు సమర్పించడమని లేద తమను తాము బలించుకొనుటయే నని తెల్పుచూ మరల వారిట్లు తెల్పిరి. “ ఈ స్థాయి అల్లాహ్ తాలా పట్ల పూర్తి అవగాహన కల్గిన తరువాతయే లభిస్తుంది. పరిపూర్ణమైన విజ్ఞానం ఏ విధముగ లభిస్తుంది?. ఈ విషయమును గూర్చి వారిట్లు తెల్పిరి: “ భయం, అభిమానం, గౌరవించడమే పరిపూర్ణ విజ్ఞానానికి మూలం. కావున ఎవరికైతే పరిపూర్ణ విజ్ఞానంను ఇవ్వడం జరుగుతుందో వారికే పూర్తి భయాన్ని, అభిమానాన్ని ఇవ్వడం జరిగింది. నిర్లక్ష్యం వలన కల్గు అన్ని రకాల పాపాల నుండి వారు కాపాడబడుతారు.” కావున అల్లాహ్ తాల పట్ల గల అభిమానం, అతని భయం, అతని స్థాయి, అతని ఉనికి మొ॥నవి విజ్ఞానాన్ని పెంచుతాయి. ఈ విజ్ఞానం పెరిగినప్పుడు మానవుడు అన్ని రకాల పాపాల నుండి దూరం ఉంటాడు. ఎందుకనగా అతనికి అల్లాహ్ తాలా యొక్క ఉనికిని గూర్చి పూర్తిగా అవగాహన కల్గుతుంది, మరల వారిట్లు తెల్పిరి: “ అట్టి విముక్తి కోసం మేము ఎవరి రక్తాన్ని ఆశించము, ఎవరిని శిలువ ఎక్కాలని కోరుకోము. మరొకరి ప్రాణా త్యాగపు అవసరం అంతకన్నా లేదు. మేము కేవలం ఒకే ఒక త్యాగాన్ని కోరుకుంటున్నాము. అది తన ఆత్మకు చెందిన త్యాగము. దాని ఆవశ్యకతను గూర్చి మనలో ప్రతి ఒక్కరు దాని ఉనికిని అర్థం చేసుకోవాలి. ఇలాంటి త్యాగానికి మరోపేరే ఇస్లాం. ఇస్లా యొక్క అర్థములోనే ప్రాణత్యాగం కోసం తన మెడను ముందుకు సమర్పించడం.

**(6వ పేజిలో చదువుము. )**

# జుమా ప్రసంగము

స్పెయిన్ దేశము పశ్చిమ దేశాలలో పరిగణించ బడినప్పటికి ఆర్థిక వనరుల పరంగా చూసినచో ఐరోపా దేశముల కంటే వెనుకబడి యున్నదని అంటూవుంటారు. ఇక్కడి ఆదాయ వనరులు, ఆదాయము, జీవన ప్రమాణములు ఐరోపాలోని ఇతర దేశాలకన్న అనగా ఫ్రాన్స్, జర్మని, హాలెండ్, ఇంగ్లాండ్ దేశాల కన్న తక్కువగానే ఉన్నాయి. అయినను పాకిస్తాన్ కన్న ఈ దేశా ఆర్థిక పరిస్థితి మేరుగ్గానే ఉన్నది.అందుకే చాలా మంది పాకిస్తానీయులు వ్యాపారము లేదా ఉద్యోగము కొరకు ఇక్కడికి వస్తారు.

యదార్థమైన, నిజమైన విషయాలను తెల్పి, మతము పేరున జరుగుచున్న ఆరాచకాలను వివరించి ఇటువంటి పరిస్థితులలో మేమక్కడ ఉండటం వలన మానసిక ఆందోళనకు గురి అవుచున్నామని లేదా శాశ్వత పీడనము ఎదురగుచున్నదని తెల్పినచో ఇక్కడి ప్రజలు, ప్రభుత్వాలు, న్యాయమూర్తులు దాదాపుగా విషయాన్ని అర్థం చేసుకుంటారని, సానుభూతిని చూపుతూ సహాయమును అందిస్తారని నేను అనేక సార్లు తెల్పినాను.

మనము మన విశ్వాసమును రక్షించుకొనుటకు, మన ధర్మముపై నిలుచుటకు మన దేశమును వీడినప్పుడు అల్లాహ్ తాలా ఆదేశములకు అత్యంత ప్రాధాన్యత నివ్వవలెను. నిజమైన ఇస్లాం అహ్మదియ్యత్‌ను స్వీకరించిన తరువాత మనం వేటికి ప్రాధాన్యతనివ్వాలి? మన బాధ్యతలు ఏమిటి ? అని మనము గ్రహించుకోవాలి. ఈ బాధ్యతలు అల్లాహ్ తాలా ఆదేశమునకు అనుగుణముగా లేనిచో మన ప్రస్థాన ఉద్దేశమును మనము పొందలేము. కాని అందుకు అనుగుణముగా ఉన్నచో మనము మన ప్రస్థాన ఉద్దేశములను పొందిన వారమగును.

"మానవుడు తన ఆత్మ సంతృప్తి కొరకు రెండు విషయాలను ఆశించును. ఒకటి ఇహలోక పరిమిత జీవితములో సంభవించే ఆపదలు, కష్టములు, ఇబ్బందుల నుండి సురక్షితముగా ఉండుట, రెండవది దేవుని నుండి దూరముచేయు పాపములు, నేరములు, ఆధ్యాత్మిక రోగముల నుండి మోక్షము పొందుట, (మానవుడు రెండు విషయాలకు గురిఅగును. ఒకటి ప్రాపంచిక కష్టనష్టాలు, రోగాలు. రెండవది ఆధ్యాత్మిక పరమైన కష్టనష్టాలు, రోగాలు. మానవుడు ఈ రెండింటి నుండి దూరముండుటకు ప్రయత్నించును). ఇహలోక శుభము అనగా శారీరక, ఆధ్యాత్మిక పరంగా ప్రతి ఆపద, కష్టము, అవమానము, అగౌరవము నుండి సురక్షితముగా ఉండుట."

కనుక ఈ ముఖ్యమైన సూత్రమును సదా గుర్తుంచుకోవలెను. ఆరాధన హక్కు చెల్లించు విషయ ప్రస్థావన వచ్చినందున చెప్పదలిచి నదేమనగా, అల్లాహ్ తాలా ఆదేశము మేరకు తమ జీవిత ఉద్దేశమును పూర్తి చేయు వారైనప్పుడే ఇది సాధ్యమగును. ఈ విషయమును తెల్పుచూ అల్లాహ్ తాలా ఇట్లనెను. **వమా ఖలఖ్తుల్ జిన్నా వల్ ఇన్‌సా ఇల్లా లియాఅబుదూన్** అనగా నేను జిన్నాతులను, మానవులను నా ఆరాధన కొరకు మాత్రమే పుట్టించితిని.

ఈ దేశములకు వలస వచ్చిన ప్రతి అహ్మదీయునిపై ఈ బాధ్యతను నేరవేర్చుటకు కృషి చేయు కర్తవ్యము గలదు. అహ్మదీయులు ఉన్న ప్రతిచోట తమ పరిసరాలలో నిజమైన ఇస్లాంను అందించవలెను. ప్రతి అహ్మదీయుని ఆచరణ, ప్రవర్తనలు, అతని ఆరాధనల ప్రమాణములు ఇతరులను తమ వైపు ఆకర్షించు విధముగా ఉండవలెను. ఇలా అహ్మదీయులు ఇతరుల కంటే భిన్నముగా కనిపించడమే కాక స్థానిక ప్రజలలో ప్రచార మార్గాములు అందుబాటులో వచ్చుటకు సహకరించును.

కనుక స్వచ్ఛమైన ముస్లిం అగుటకు ప్రయత్నించుట మనలోని ప్రతి ఒక్కరి క్తవ్యము. ధర్మము వలన అనివార్య పరిస్థితులలో మనము మన దేశమును వీడవలసి వచ్చినందున ఇక్కడికి వచ్చిన తరువాత ధార్మిక బోధనలను ఆచరించు హక్కు చెల్లించువారము కావలెను. (ఆమీన్).

**సయ్యిద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 06 ఏప్రిల్ 2018 ( 06 షఅదత్ 1397 హి.ష) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

స్పెయిన్ దేశము పశ్చిమ దేశాలలో పరిగణించ బడినప్పటికి ఆర్థిక వనరుల పరంగా చూసినచో ఐరోపా దేశముల కంటే వెనుకబడి యున్నదని అంటూవుంటారు. ఇక్కడి ఆదాయ వనరులు, ఆదాయము, జీవన ప్రమాణములు ఐరోపాలోని ఇతర దేశాలకన్న అనగా ఫ్రాన్స్, జర్మని, హాలెండ్, ఇంగ్లాండ్ దేశాల కన్న తక్కువగానే ఉన్నాయి. అయినను పాకిస్తాన్ కన్న ఈ దేశా ఆర్థిక పరిస్థితి మేరుగ్గానే ఉన్నది.అందుకే చాలా మంది పాకిస్తానీయులు వ్యాపారము లేదా ఉద్యోగము కొరకు ఇక్కడికి వస్తారు. అహ్మదీయుల విషయంనకు వచ్చినచో, అహ్మదీయులు పాకిస్తాన్ నుండి రెండు కారణాల వలన బయటి దేశాలకు వలస వెళ్ళుచుంటారు. వీటిలో ముఖ్యమైన కారణం మత పరమైన ఆంక్షలు, స్వాతంత్ర్యము లేక పోవడమే. రెండవది ఆర్థిక పరిస్థితులు ఇక్కడ మెరుగ్గా వుండడం. ఇక్కడికి వచ్చే వారిలో అధికులు అసైలమ్ తీసుకొనుటకు లేదా శాశ్వత పౌరసత్వము పొందుటకు అహ్మదీయులమైన మాకు పాకిస్తాన్‌లో స్వతంత్ర్యముగా తమను తాము ముస్లిములమని చెప్పుకునే స్థితిలేదని, స్వేచ్ఛగా ప్రార్థనలు చేసుకునే అవకాశం లేదని, లేదా ధార్మిక ఆచారములు పాటించలేని పరిస్థితి పాకిస్తాన్‌లో ఉన్నదని విన్నవించుకుంటారు. ఇక్కడ అభ్యర్థనను ఇచ్చుకొనునప్పుడు కొందరు తమ పరిస్థితులను ఉన్నవి ఉన్నట్లుగానే చెప్పుకుంటారు. కాని కొందరు అనవసరముగా ఇతర సాకులు కూడ చెప్పుకుంటారు.

యదార్థమైన, నిజమైన విషయాలను తెల్పి, మతము పేరున జరుగుచున్న ఆరాచకాలను వివరించి ఇటువంటి పరిస్థితులలో మేమక్కడ ఉండటం వలన మానసిక ఆందోళనకు గురి అవుచున్నామని లేదా శాశ్వత పీడనము ఎదురగుచున్నదని తెల్పినచో ఇక్కడి ప్రజలు, ప్రభుత్వాలు, న్యాయమూర్తులు దాదాపుగా విషయాన్ని అర్థం చేసుకుంటారని, సానుభూతిని చూపుతూ సహాయమును అందిస్తారని నేను అనేక సార్లు తెల్పినాను. కావున వ్యాజ్యాము వేయునప్పుడు ఇతరుల మాటలు నమ్మి, ఇక్కడి న్యాయవాదుల మటలు విని తమను తాము, తమ విషయమును సంక్లిష్టముగా చేసుకోకూడదు. అదే విధముగా మొదటి నుండి చివరి వరకు తమ వాంగ్మూలము ఒకే విధముగా ఉండవలెను. వాగ్మూలం మార్చడం వలన అధికారులకు అసత్యమనే అనుమానం కలుగుతుంది. అహ్మదీయులు అబద్ధము నుండి తప్పకుండా దూరముండవలెను.

అల్లాహ్ తాలా అబద్ధమును అన్యారాధనకు సమానముతో పోల్చేను. ఒక అహ్మదీయుడు అన్యారాధనకు పాల్పడునని ఎన్నడు ఊహించలేము. ఎందుకనగా అతడు ఒకవైపు నేను అందరి కన్న ఎక్కువగా దైవ ఏకత్వమును అంగీకరిస్తాని, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బానిసత్వంను స్వీకరించెదనని, ఈ కాలపు ఇమామ్, మసీహ్ మౌవూద్, మహ్ది మౌవూద్ ను విశ్వసిస్తానని ప్రకటించును. రెండవ వైపు ఒక దైవారాధకుడు దూరముండవలసిన ప్రాథమిక పాపము నుండి దూరముండక పోవడమేటి?.

ప్రాపంచిక లాభమును పొందుటకు అల్లాహ్ తాలా నుండి దూరమగు ఏదేని అతి పెద్ద పాపపు పనికి పాల్పడుచున్నామా? లేదా? అని ప్రతి అహ్మదీయుడు ఆత్మపరిశీలన చేసుకొనవలెను.

మనము మన విశ్వాసమును రక్షించుకొనుటకు, మన ధర్మముపై నిలుచుటకు మన దేశమును వీడినప్పుడు అల్లాహ్ తాలా ఆదేశములకు అత్యంత ప్రాధాన్యత నివ్వవలెను. నిజమైన ఇస్లాం అహ్మదియ్యత్‌ను స్వీకరించిన తరువాత మనం వేటికి ప్రాధాన్యతనివ్వాలి? మన బాధ్యతలు ఏమిటి ? అని మనము గ్రహించుకోవాలి. ఈ బాధ్యతలు అల్లాహ్ తాలా ఆదేశమునకు అనుగుణముగా లేనిచో మన ప్రస్థాన ఉద్దేశమును మనము పొందలేము. కాని అందుకు అనుగుణముగా ఉన్నచో మనము మన ప్రస్థాన ఉద్దేశములను పొందిన వారమగును. అట్టి పరిస్థితులలో అల్లాహ్ తాలా శుభములు కూడ మనకు తోడుండును. ఒకవేళ అసత్యముపై మన పునాది ఉన్నచో, ప్రాపంచికమును పొందుటను మన ఉద్దేశమును భావించినచో మనము అల్లాహ్ తాలా శుభములకు వారసులము కాలేము. అల్లాహ్ తాలాను ఒక్కడేనని విశ్వసించువారు. అల్లాహ్‌తాలాను ఆరాధించువారు ఎన్నడు అన్యారాధనకు పాల్పడలేరు. తమ జీవిత ఉద్దేశ వాస్తవమును అర్థము చేసుకున్న వారి జీవిత మొదటి ఉద్దేశము అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటగును. ప్రాపంచికమును పొందుట, ప్రాపంచిక ఐశ్వర్యములలో లీనమగుట మన ఉద్దేశము కాదని సదా మనము గుర్తుంచుకోవాలి. అంతేగాకుండా ఒక విశ్వాసి లక్షణము కూడ కాదు. అల్లాహ్ తాలాను తృప్తి పర్చుటకు, అతను సూచించిన జీవిత ఉద్దేశమును పొందుటకు మనము ప్రయత్నించినప్పుడు మాత్రమే మనము నిజమైన సఫలమును పొందగలము. ఈ ప్రపంచములోకి వచ్చిన ఉద్దేశమును పూర్తి చేయగలము. ఈ ప్రపంచము దీని వరములు మనకు ఎలాగూ లభించును. ఎందుకనగా తన వద్దకు వచ్చిన వారిని అల్లాహ్ తాలా ఇహపరలోక వరములనుండి దూరముంచడు. నాతో ఇహ పరలోక శుభములను కోరమని అల్లాహ్ తాలా మనకు ఈ ప్రార్థనను నేర్పించెను. అతడిట్లనెను. **రబ్బనా ఆతినా ఫిద్దునియా హసనతన్ వ ఫిల్ ఆఖిరతి హసనతన్ వకినా అజాబన్నార్.** (అల్ బఖరహ్:202)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయమును గూర్చి తెల్పుచూ ఇట్లనిరి.

"మానవుడు తన ఆత్మ సంతృప్తి కొరకు రెండు విషయాలను ఆశించును. ఒకటి ఇహలోక పరిమిత జీవితములో సంభవించే ఆపదలు, కష్టములు, ఇబ్బందుల నుండి సురక్షితముగా ఉండుట, రెండవది దేవుని నుండి దూరముచేయు పాపములు, నేరములు, ఆధ్యాత్మిక రోగముల నుండి మోక్షము పొందుట, (మానవుడు రెండు విషయాలకు గురిఅగును. ఒకటి ప్రాపంచిక కష్టనష్టాలు, రోగాలు. రెండవది ఆధ్యాత్మిక పరమైన కష్టనష్టాలు, రోగాలు. మానవుడు ఈ రెండింటి నుండి దూరముండుటకు ప్రయత్నించును). ఇహలోక శుభము అనగా శారీరక, ఆధ్యాత్మిక పరంగా ప్రతి ఆపద, కష్టము, అవమానము, అగౌరవము నుండి సురక్షితముగా ఉండుట."

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 302)

మరల వారు (అ) రబ్బనా అను పదాన్ని విశ్లేషిస్తూ ఇలా తెల్పిరి:

" ....... చూడండి అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. రబ్బనా ఆతినా ఫిద్దునియా హసనతన్ ........ వాస్తవానికి రబ్బనా అనుపదములోనే పశ్చత్తాపము గురించి ఒక సూక్ష్మమైన సంజ్ఞ గలదు." మానవుడు రబ్బనా అనగా ఓ మా ప్రభువు అన్నప్పుడు అల్లాహ్ తాలా వైపు మోకరిల్లును. మరల ఇట్లనిరి. " ఎందుకనగా రబ్బనా అన్నప్పుడు అతడుఉ గతములో ఆశ్రయించిన ఇతర ప్రభువులతో విసిగి వేసారి ఈ ప్రభువు వైపు వచ్చినట్లు అగును. బాధ దు:ఖము లేనిదే ఈ పదములు వెలువడవు...." మానవుడు స్వచ్ఛతతో రబ్బనా అని పిలిచినప్పుడు ఆవేదనతో రబ్బనా అనే పదము వెలువడును. కొందరు కేవలం నామ మాత్రముగానే రబ్బనా అనే దుఆను చదువుతుంటారు. కాని మానవుడు మనస్పూర్తిగా దుఆ అడిగినప్పుడే వాస్తవముగా రబ్బనా అనే పదము నోటి నుండి వెలువడును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పిన ప్రకారం స్వచ్ఛమైన బాధ, దు:ఖము మానవునిలో ఏర్పడనంత వరకు మానవుని నోటి నుండి రబ్బనా అనే పదము వెలువడును. వారిట్లనిరి. "వాస్తవానికి మానవుడు అనేక దేవుళ్ళను తయారు చేసుకున్నాడు. అతని సాకులు, మోసాలపై అతనికి దేవునిపై ఉన్నట్లే నమ్మకముండును. ఫలితముగా అతనికి అవే దేవుళ్ళుగా కనబడును. ఒకవేళ అతనికి తన విద్య, బలము, ఆధిపత్యముపై గర్వమున్నచో అదే అతనికి ప్రభువగును. ఒకవేళ అతనికి తమ అందము లేదా ధనము, సిరిసంపదలపై అహంకారమున్నచో అదే అతనికి ప్రభువగును. సారంశమేమనగా ఇటువంటి వేలాది ఆధారములు అతని వెంట గలవు. వీటినన్నింటిని వీడి, వీటితో విసిగివేసారి చివరికి ఏకైక, నిజమైన స్వచ్ఛమైన ప్రభువు ముందుట తల వంచునంత వరకు రబ్బనా అను పదము దు:ఖము, బాధాతప్త పిలుపులతో అతని ఆస్థానంలో మోకరిల్లనంత వరకు అతడు నిజమైన ప్రభువును అర్థం చేసుకోనట్లే అగును." నేను ముందుగా తెల్పినట్లు మేము రబ్బనా అనే దుఆలు చేస్తుంటామని ప్రజలు ఆరోపణలు చేస్తుంటారు. కాని వారు (అ) ఇలా తెల్పిరి. దు:ఖము, బాధాతప్త పిలుపు వెలువడినప్పుడే నిజమైన రబ్బనా అను పదము వెలువడును. నేను రబ్బనా అన్నప్పుడు నా ఏకైక అల్లాహ్‌ను వేడుకుంటున్నానను, అతడే నా స్వచ్ఛమైన ఆరాధకుడు అనే వాస్తవమును తెలుసుకున్నప్పుడే ఇది సాధ్యమగును. ఇలా జరిగినప్పుడే అతడు నిజమైన అల్లాహ్‌ను అర్థం చేసుకొనెను. అతనితోనే యాచించును. " కావున వారు ఇటువంటి బాధతప్త, హృదయపూర్వకముగా అతని వద్ద తమ పాపములను అంగీకరించి పాశ్చాత్తప పడ్డప్పుడు అతడిని సంబోంధించి నీవే మా నిజమైన, స్వచ్ఛమైన ప్రభువు, కాని మేము పొరపాటున ఇతర చుట్టు తిరుగుచుంటిమి. ఇప్పుడు మేము ఆ అసత్య విగ్రహాలను, బూటకపు ఆరాధ్యదైవములను వీడి సహృదయముతో నీ పోషణను అంగీకరించుచున్నాని అనును.మరియు నీ ఆస్థానమునకే వచ్చుచున్నానని మొరపెట్టుకొనును. "

(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 188-189)

స్వచ్ఛందముగా వినయ విధేయతలతో అల్లాహ్ తాలా వద్ద మోకరిల్లి అతన్ని ఆరాధించి, తమ జీవిత ఉద్దేశమును అర్థము చేసుకొను ఈ స్థితినే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనలో చూడదల్చిరి. ఈ విధముగా మనము మన పోషకున్ని ప్రార్థించు హక్కు చెల్లించినప్పుడు, ఇహలోక శుభములు కూడ మనకు లభించును. పరలోక శుభములు కూడ మనకు లభించును. వాస్తవానికి పరలోక శుభముల కొరకే ఇహలోక శుభములను మానవుడు యాచించును. అనగా ఆరోగ్యమున్నచో అల్లాహ్ తాలా ఆరాధన హక్కు చెల్లించవచ్చును. ఆరోగ్యము ఒక ప్రాపంచిక వరము, సుఖము, శుభములకు చెందినది. ఒకవేళ ఆరోగ్యమున్నచో మానవడు సరైన రీతిలో ప్రార్థన చేయవచ్చును. ధనమున్నచో అల్లాహ్ తాలా ధర్మము కొరకు ధనము త్యాగము చేయవచ్చును. అతని దాసుల హక్కుల చెట్టించుటకు అనుగ్రహము లభించును.

కనుక ఈ ముఖ్యమైన సూత్రమును సదా గుర్తుంచుకోవలెను. ఆరాధన హక్కు చెల్లించు విషయ ప్రస్థావన వచ్చినందున చెప్పదలిచి నదేమనగా, అల్లాహ్ తాలా ఆదేశము మేరకు తమ జీవిత ఉద్దేశమును పూర్తి చేయు వారైనప్పుడే ఇది సాధ్యమగును. ఈ విషయమును తెల్పుచూ అల్లాహ్ తాలా ఇట్లనెను. **వమా ఖలఖ్తుల్ జిన్నా వల్ ఇన్‌సా ఇల్లా లియాఅబుదూన్** (అజ్జారియాత్ :57) అనగా నేను జిన్నాతులను, మానవులను నా ఆరాధన కొరకు మాత్రమే పుట్టించితిని.

అల్లాహ్ తాలా ఆదేశముల వైపు మనము చూచినప్పుడు అల్లాహ్ తాలాను ఎన్నడు మరిచిపోకూడదని ఒక ఆదేశము తరువాత మరో ఆదేశము మనకు గుర్తు చేయును. మీ ప్రాపంచిక ప్రయత్నములు కూడ మిమ్ములను అల్లాహ్ తాలా స్మరణను విస్మరించునట్లు చేయకూడదు. మీ ప్రాపంచిక కోరికలను తీర్చుకొనుట మీ ఉద్దేశము కాకూడదు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి:

అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. " నన్ను గుర్తించాలని, నన్ను ఆరాధించాలని నేను మానవులను, జిన్నాతులను సృష్టించానని అల్లాహ్ తాలా తెల్పినాడు. కావున మానవుని జీవిత అసలు ద్దేశము అల్లాహ్ తాలా

ఆరాధన. అల్లాహ్ తాలా జ్ఞానము, అల్లాహ్ తాలా కొరకు త్యాగము చేయుటయేనని ఈ సూక్తితో స్పష్టమగును.” ఇంకా ఇట్లనిరి. “మానవుడు తమ జీవిత ఉద్దేశమును తానే న్ణియించుకొను స్థోమత అతనికి లేదను విషయము ఒక బహిరంగ సత్యము. ఎందుకనగా మానవుడు తన ఇష్టముతో రాడు, తన ఇష్టముతో తిరిగి వెళ్ళడు. వాస్తవానికి అతనొక సృష్టి. సృష్టి కర్త అతనిని ఇతర ప్రాణుల కంటే గొప్ప, ఉన్నత శక్తులు ప్రసాదించెను. అనగా ఇతరుల కంటే ఉత్తమప్రాణిగా చేసెను. ఉత్తమ శక్తులను ప్రసాదించెను. (అనగా ఇతర ప్రాణుల కంటే అతడు మానవుడినే వివేకవంతునిగా సృష్టించాడు. అతనికి అన్ని రకాల శక్తులను సమకూర్చినాడు.) అతడే మనవుని జీవితమునకు ఒక ఉద్దేశము నిర్ధారించెను. మానవుడు ఈ ఉద్దేశమును అర్ధము చేసుకున్నా, చేసుకోలేక పోయినా నిస్సందేహాముగా అల్లాహ్ తాలా ఆరాధన, అల్లాహ్ తాలా జ్ఞానము, అల్లాహ్‌లో లీనమగుటయే మానవ జీవిత ఉద్దేశము.”

(ఇస్లాం ఉసూల్‌కి ఫిలాసఫి, రూహాని ఖజాయిన్ సంపుటి 10, పుట 414)

మానవుడు ఈ ఉద్దేశమును గుర్తుంచుకొన్నప్పుడు అతడు నిజమైన విశ్వాసి అగును. ఇహలోక శుభములను కూడ అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు ఉపయోగించును. కనుక మానవుని మేధా సామార్థ్యములు, మానవుని శారీరక శక్తులు, మానవుని మేరుగైన ఆర్థిక స్థితులు, ఆధునిక కాలపు ఆవిష్కరణలు మన జీవిత ఉద్దేశము నుండి ఇవి మనలను దూరము చేయకూడదు. ఆరోగ్యం, ధనము, మేధస్సు, సామార్థ్యములు, మనచుట్టూ ఉన్న ప్రాపంచిక తళకులు, మెరుపులు మనలను మన జీవిత లక్ష్యము నుండి దూరం చేయకుండా ఉండునట్లు చూసుకోవాలి. నేను ముందుగా తెల్పినట్లు తమ దేశంలో ధార్మిక నిబంధనలు ఉన్నందున, అహ్మదీయులలో అనేకులు తమ ధర్మమును కాపాడుకొనుటకు ఈ దేశాలకు వలస వచ్చుచున్నారు. కావున ఈ విషయాన్ని మనము ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. ఆల హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారము ఒక సుదీర్ఘ అంధాకార కాలము తరువాత మరల ఇస్లాం సూర్యుడు మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలములో ఉదయించవలసి ఉండెను. అతడు స్వచ్ఛమైన ఇస్లామీయ బోధనలు బోధించి ముస్లింల హృదయాలను అంధాకారముల నుండి కాంతివైపు తీసుకరావలసి ఉండెను. ముస్లిమేతరులకు కూడ నిజమైన, అందమైన ఇస్లామీయ బోధనలు చెప్పవలసి ఉండెనని అహ్మదీయులు ప్రకటింతురు.

ఈ దేశములకు వలస వచ్చిన ప్రతి అహ్మదీయునిపై ఈ బాధ్యతను నేరవేర్చుటకు కృషి చేయు కర్తవ్యము గలదు. అహ్మదీయులు ఉన్న ప్రతిచోట తమ పరిసరాలలో నిజమైన ఇస్లాంను అందించవలెను. ప్రతి అహ్మదీయుని ఆచరణ, ప్రవర్తనలు, అతని ఆరాధనల ప్రమాణములు ఇతరులను తమ వైపు ఆకర్శించు విధముగా ఉండవలెను. ఇలా అహ్మదీయులు ఇతరుల కంటే భిన్నముగా కనిపించడమే కాక స్థానిక ప్రజలలో ప్రచార మార్గాములు అందుబాటులో వచ్చుటకు సహకరించును. మొదట తమ జీవిత ఉద్దేశమును అర్థం చేసుకొని, అనంతరం ఇతరులకు ఈ జీవిత ఉద్దేశమును అర్థం చేసుకొనుటకు ఆహ్వానించాలను గొప్ప ఉద్దేశమును ప్రతి అహ్మదీ గుర్తుంచుకోవలెను. అల్లాహ్ తాలా సృష్టించిన ప్రాపంచిక వరములు అల్లాహ్ తాలా నుండి దూరము చేయుటకు కాక అల్లాహ్ తాలా దగ్గరగా చేయుటకను వాస్తవమును ప్రపంచానికి సృష్టము చేయవలెను. కనుక ఇందులో మధ్యేమార్గమును అవలంభించుము. హద్దులు దాటినచో మీరు వినాశనము వైపు పోవుదురు. ఈ విధముగా వినాశనము వైపు పోవు ఆలోచన కూడ గత నాలుగైదు సంవత్సరముల క్రితం ప్రజలకు లేకుండెను. దీనిని అంగీకరించుటకు సిద్దముగా లేకుండెను. కాని నేడు పరిస్థితులు పూర్తిగా భిన్నముగా ఉన్నవి. ఏ వినాశనము వైపు వీరు వెళ్ళుచున్నారో దీనికి ముఖ్య కారణము పశ్చిమ దేశముల ప్రగతి మమ్ములను రక్షించునని లేదా నష్టము వాటిల్లినా దానిని మేము పూరించుకోగలమని భావించడమే. ఇలా ఆలోచించూ వారి తప్పిదమిది. యుద్ధములు వినాశనము సృష్టించునప్పుడు ఆర్థికముగా బలంగా ఉన్న ప్రభుత్వములు కూడ యుద్దముల తరువాత తమను తాము కాపాడుకొనుటకు మొదటగా ప్రయత్నించును. ఆర్థికముగా వెనుకబడిన దేశములు మరింత దుర్భర పరిస్థితులకు దిగజారిపోవును. కనుక అహ్మదీయులున్న ప్రతిచోట ఆచరణాత్మకంగా ప్రయత్నించుము. అన్నిటికంటే ముఖ్యముగా అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు దృష్టిసారించవలెను. ప్రపంచమును వినాశనము నుండి అల్లాహ్ తాలా శుభము మాత్రమే రక్షించును. అల్లాహ్ తాలా శుభములను ఆకర్శించుటకు అల్లాహ్ తాలా బోధించిన మాటలను ఆచరించవలెను. అతని ఎదుట మోకరిల్లి మాత్రమే అతని ప్రీతిని పొందవచ్చును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ను విశ్వసించినంత మాత్రమున ఒక వ్యఇక్త ఇహపరలోక శుభములకు అధినేత కాలేడని, నరకాగ్ని నుండి రక్షించబడడని గుర్తుంచుకోవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించనందున తమ జీవితమును అల్లాహ్ తాలా ఇష్ట ప్రకారము మలచుకొను బాధ్యతను మోపునని గుర్తుంచుకోవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒకచోట ఇట్లనిరి.

‘‘కేవలం బైఅత్ చేసినంత మాత్రమునే ప్రయోజనము లేదని గుర్తుంచుకొనుము. బైఅత్ యొక్క నిజమైన భావనను పూరించనంత వరకు ఈఆచారముతో అల్లాహ్ తాలా సంతృప్తి చెందదు. అప్పటి వరకు బైఅత్ నిజమైన బైఅత్ గాకా ఒక ఆచారము మాత్రమే అనబడును. కావున బైఅత్ నిజమైన ఉద్దేశమును పూర్తి చేయుటకు కృషి చేయుము. నిజమైన ఉ ద్దేశమేమిటి?. దైవభక్తిని కల్గించుకొనుము. పవిత్ర ఖుర్ఆన్‌ను పూర్తి శ్రద్ధతో చదువుము. అనంతరం ఆచరించుము. ఎందుకనగా అల్లాహ్ తాలా కేవలం నోటి మాటలతో సంతృప్తి చెందదనునది వాస్తవము. అల్లాహ్ తాలా ఆదేశములను పాటించుట, నివారించిన విషయుముల నుండి దూరముండుటయే అల్లాహ్ తాలా ప్రీతికి కారణమగును. అతగు నివారించిన విషయముల నుండి దూరముండవలెను. ఇదెంత సృష్టమైన విషయమనగా మానవుడు కూడ ఉత్తినోటి మాటలతో ఆనందించడు. అతడు కూడ సేవతోనే సంతోషించును. సత్యమైన ముసి&ం అసత్య ముస్లింలో ఇదే తేడా గలదు. అసత్య ముస్లిం కేవలం మాటాలాడును తప్ప ఏమియును చేయడు. అతనికెదురుగాఉన్న స్వచ్ఛమైన ముస్లిం మాటలాడక ఆచరించును. నా దాసుడు నన్ను ఆరాధించుచున్నాడని. నా కొరకు ప్రాణులకు సేవ చేయుచున్నాడని అల్లాహ్ చూచినప్పుడు అతనిపై తన దూతలను పంపును. తన వాగ్దానము మేరకు నిజమైన ముస్లిం అసత్య ముస్లింలో తేడా చూపించును. ”

(మల్ఫూజాత్ సంపుటి 6, పుట 404-405, )

కనుక స్వచ్ఛమైన ముస్లిం అగుటకు ప్రయత్నించుట మనలోని ప్రతి ఒక్కరి క్తవ్యము. పరలోక శుభములకు వారసలగుటకే ఈ ప్రాపంచిక శు భములు, వరముల నుండి ప్రయోజనము పొందవలెను. మనము ప్రార్థనల హక్కులు చెల్లించువారము కావలెను. ధర్మము వలన అనివార్య పరిస్థితులలో మనము మన దేశమును వీడవలసి వచ్చినందున ఇక్కడికి వచ్చిన తరువాత ధార్మిక బోధనలను ఆచరించు హక్కు చెల్లించువారము కావలెను. అల్లాహ్ తాలా అందరిని ఇందుకు అనుగ్రహించుగాకా! (ఆమీన్).


ప్రొII ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None

మస్రూర్ హొటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ



SEELIN® TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

(2వ పేజి తరువాత చదువుము. )

అనగా సూర్తి ప్రీతితో తన ఆత్మను దేవుని ఆస్థానము ముందు ప్రవేశపెట్టడం. ఈ ప్రియమైన నామమే పూర్తి ధర్మశాస్త్రానికి ఆత్మ వంటింది. ఆదేశాలన్నింటికి ప్రాణం వంటింది. బలి అవ్వడం కోసం తన మనస్పూర్తిగా సంతోషముతో ప్రీతితో తన మెడను ముందుకు పెట్టటకు పరిపూర్ణ అభిమానాన్ని, పరిపూర్ణ ప్రేమను చాటుతుంది. పరిపూర్ణ ప్రేమ పరిపూర్ణ విజ్ఞానంను కోరుకుంటుంది. కావున ఇస్లాం పదము నిజమైన త్యాగం కోసం పరిపూర్ణ విజ్ఞానం మరియు పరిపూర్ణ అభిమానంను కోరుకుంటుంది. ఈ విషయాన్నే తెల్పుచూ అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆనంలో ఈ విధముగా తెల్పినాడు. (హజ్: 38) అనగా మీరు చేయు బలి యొక్క మాంసం గాని, రక్తం గాని నా వద్దకు చేరుకోవు. కేవలం మీరు చేయు త్యాగము నా వద్దకు చేరుతుంది. ఎలాంటి త్యాగము?. మీరు నాతో భయపడుము, నా కోసం నిష్టాపరతను ఎంచుకొనుము. ”

(లెక్చర్ లాహౌర్, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 151-152)

కావున ఈ చిట్కాను, ఈ తత్వాన్ని తప్పక అర్థం చేసుకోవాలి. అల్లాహ్ తాలా భయభ్రాంతులను కల్పించువాడు కాదు. నాకు భయపడుమని ఆదేశించినందున అతడు భయంకరంగా ఉన్నాడని, అందుకే అతనికి తప్పకుండా భయపడాలని ఏమాత్రం అర్థం కాదు. అలా ఎన్నడు కాదు. అతి ప్రియమైన బంధువులను బాధ పెట్టినచో ఏర్పడు భయమే అల్లాహ్ విషయంలో ఏర్పబడవలెను. పిల్లలు తమ తల్లి కోపించుకో కూడదని అనేక విధాలుగా భయపడుతుంటారు. అంతమాత్రమున తల్లి భయంకరముగా ఉంటుందని అర్థం కాదు. వాస్తవానికి తల్లి ప్రేమ ప్రపంచములో మరెక్కడ దొరకదు. పిల్లలకు తల్లితో ఒక ప్రత్యేక అనుబంధము ఉంటుంది. అందు వలనే వారు తమ తల్లి కోపమును భరించలేరు. వారి ప్రతీ మాటను గౌరవించాలని కోరుకుంటారు. పెద్ద వయస్సుకు చేరుకున్న తరువాత కూడ తమ తల్లిదండ్రులు బాధ పడకూడదని పిల్లలు జాగ్రత తీసుకుంటారు. వారిని సంతోషపెట్టుటకు అన్ని రకాలుగా ప్రయత్నిస్తుంటారు. ప్రాపంచిక ప్రేమాభిమానంలలో కూడ మనము ఈ దోరణిని సహజముగా చూస్తుంటాము. ఇవి తాత్కాలిక ప్రేమలే. అయినా కూడ తాము ప్రేమించిన వారి మన్నన కోసం వారి నాటకాలను భరించడానికి ప్రాపంచీకులు చేయని ప్రయత్నాలు ఉండవు. ఇవన్ని తాత్కాలికమైన ప్రేమలే, ఏదో ఒకరోజు ఇవి తమ అంతిమ దశకు చేరుకుంటాయి. కొన్ని సార్లు ఈ ప్రేమలు కొంత కాలం తరువాత అంతమొందుతాయి. కాని దేవుని పట్ల గల ప్రేమ ఇహపరలోకాలను సంస్కరించుకొనుటకు దొహదపడుతుంది. కావున మీ హృదయాలలో దేవుని భయమును కల్పించుకొనుము అను దేవుడు తెల్పిన వాఖ్యములో కూడ కేవలం ప్రేమయే దాగి ఉన్నది. దేవుని స్థానమును గుర్తించుట వలనే ఆదేశించడమైనది. వారు (అ) ఇలా తెల్పిరి. దేవునిగూర్తి పూర్తిగా అవగాహణ కలుగనంత వరకు అతనిపట్ల స్వచ్ఛమైన భయము ఏర్పడదు. దైవత్వపు వాస్తవికత తెలియనందునే అనేక మంది ప్రజలు పాపములు చేస్తుంటారు. సాధారణముగా ప్రజలు అల్లాహ్ తాలా పట్ల గల ప్రేమను కేవలం నోటి మాటలతో వ్యక్తపర్చుతారు కాని అప్పుడప్పుడు ప్రాపంచిక వ్యామోహం దేవుని ప్రేమపై ఆధిపత్యం చలాయిస్తుంది. అందువలనే మానవుడు ఈ ప్రాపంచపు తాత్కాలిక వ్యామోహము నుండి ప్రయోజనం పొందుటకు అల్లాహ్ తాలా ఆదేశాలను మరచిపోతుంటాడు. సర్వశక్తులకు అల్లాహ్ తాలాయే అధికారి అని అంగీకరిస్తూనే ప్రాపంచిక నాయకులను సంతోషం పెట్టడం కోసం అల్లాహ్ తాలా ఆదేశాలను వదిలివేస్తుంటాడు. కొన్ని సార్లు మానవుడు ఎంతటి చెడుకు అలవాటు పడుతాడనగా అతడు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తూ పని చేస్తుంటాడు. దేవుడు అనే వాడు ఒకడు ఉన్నాడు, అతని చూపు నాపైనే ఉన్నది, అతడు నన్ను చూస్తున్నాడనే ఆలోచనయే అతనికి కలుగదు. మరల వారిట్లు తెల్పిరి: అల్లాహ్ తాలాను గూర్చిన పూర్తి అవగాహాణను కల్గిఉన్నవారు అతని పట్ల గల ప్రేమలో, భయములో రెండింటిలో అభివృద్ధి చెందుతారు. ఈ ప్రామాణికమును చేరుకున్న వారు విచ్చలవిడిగా పాపాలు చేయుటకు భయపడుతారు.వారు ఆ పాపాముల నుండి పరిశుద్దులవుతారు. తమ ఆరాధ్యదైవమును ఏ విధముగా సంతోషపర్చాలి అని వారు రాత్రింభవళ్ళు కలత చెందుతూనే ఉంటారు. అతని ఆదేశాలను పాటించుటకు ఎల్లవేళల ప్రయత్నిస్తూనే ఉంటారు. అల్లాహ్ తాలా ఆదేశాలపై ప్రాపంచిక ప్రయోజనాలకు ప్రాధాన్యతనివ్వరు. అందుకోసం వారు తమ కోరికలను, తమ వాంచలను త్యాగం చేయవలసి వచ్చినను త్యాగం చేయుటకు సిద్దపడుతారు. ఈ త్యాగానికి మరోపేరే ఇస్లాం. లేదా మనం చేయునటువంటి బైఅత్ వాగ్దానము అనగా నేను ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యత నిచ్చెదను, అల్లాహ్ తాలా స్థాయి, ఉనికిని గూర్చిన పూర్తి అవగాహన ఉన్నప్పుడే మనము ఈ ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యత నిచ్చు వాస్తవ ప్రామాణికము పొందగలము. ఇక్కడ తెలుసుకోవలసిన మరో విషయమేమనగా, మనస్సును అంతం చేసుకోవడం, ధర్మమనకు ప్రాపంచికముపై ప్రాధాన్యత నిచ్చెదననే వాగ్దానము తప్పని పరిస్థితులలో గాని లేకా నామమాత్రముగా గాని చేయకూడదు. కేవలం మనస్పూర్తిగా, ప్రీతిని పొందుటకై మాత్రమే చేయవలెను. మానవుడు అల్లాహ్ తాలా పట్ల నిష్టాపరతను ఏర్పర్చుకున్న తరువాతయే ఇది సాధ్యమగును.

ఈ అంశమును వారు (అ) మరోక చోట కూడ తెల్పిరి: “ అల్లాహ్ తాలా ఎన్నో అత్యవసర ఆదేశాల కొరకు ఇస్లాం ధర్మశాస్త్రమును ఆదర్శముగా నిలిపెను. కావున తన పూర్తి శక్తి సామర్థ్యములతో, తన పూర్తి ఉనికితో అల్లాహ్ తాలా మార్గంలో అర్పించుకోవాలని మానవునికి అల్లాహ్ ఆదేశం గలదు. అందుకే బాహ్యపరమైన త్యాగాలను కూడ ఈ స్థితికోసమే ఉదాహరణగా ఏర్పటుచేయడం జరిగింది. కాని అల్లాహ్ తాలా తెల్పినట్లుగా వాస్తవమైన త్యాగం మాత్రం ............ లోనే గలదు. అనగా గొర్రెల, మేకల బలి కేవలం ఒక ఉదాహరణ మాత్రమే. ఏ విధముగానైతే ఈ చిన్న ప్రాణి మనకోసం బలి అవుచున్నదో అదే విధముగా మనము అల్లాహ్ తాలా కొరకు మన మనస్సును బలి చేయుచున్నమా? లేదా? అని పరీక్షించుకోవాలి. ఈ బాహ్య ఉదాహరణలను మానవుని ముందు ఉదాహరించడం జరిగింది. తద్వారా అతడు తనను తాను పరీక్షించుకోవచ్చును. మరల వారు ఈ సూక్తిని వివరిస్తూ ఇలా తెల్పిరి: “అనగా దేవుని నీ బలి జంతువు మాంసం, రక్తం చేరదు , కాని నీలోని నిష్టాపరత చేరుతుంది. అనగా అతనితో ఎంతగా భయపడవలెననగా, ఒక రకముగా అతని మార్గములో నీవు మరణించునట్లుగా ఉండవలెను. అంతేగాకుండా నీవు ఏవిధముగా నీ చేతితో జంతువును బలి ఇచ్చెదవో అదే విధముగా నీవు కూడ అల్లాహ్ మార్గములో బలి అవుటకు సిద్దముగా ఉండుము. ఒకవేళ


## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**“అల్లాహ్ ప్రమాణము”**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

ఎవరిలోనైన నిష్టాపరత ఇంతకన్న తక్కువ ఉన్నచో అతని విశ్వాసం వృథాయే."

(చశ్మయే మఅరుఫత్ , రూహాని ఖజాయిన్ సంపుటి 23, పుట 99, అనుబంధము)

మరల బాహ్యముగా ఆచరించు త్యాగాలు, నమాజ్‌లను, రోజాలను ఎందుకు నిర్ణయించబడినవో వాటి వాస్తవికతను తెల్పుచూ ఒకచోట వారిట్లు తెల్పిరి. " బాహ్య నమాజ్‌లు, ఉపవాసములలో ఒకవేళ స్వచ్ఛత, సత్యత లేకున్నచో వాటిలో ఎలాంటి ప్రత్యేకత ఏర్పడదు. సన్యాసులు, వైరాగ్యులు తమకు తెలిసినన్ని ఆసనాలు వేస్తుంటారు. వారి కొందరు తమ చేతులను సన్నగా చేసుకోవడంను కూడ చూస్తుంటాము. " వైరాగ్యులు ఎలాంటి ఆసనాలు వేస్తుంటారనగా, వారి చేతులను ఒకేచోట పెట్టి దానిని కదల్చకుండా చాలా రోజుల వరకు, నెలల వరకు ఉంటారు. ఫలితముగా వారి చేతులు సన్నగా మారిపోతుంటాయి. మరల ఇట్లనిరి: " ఎంతో కష్టమైన సహసాలను చేస్తుంటారు. తమను తామే కష్టనష్టలకు గురి చేసుకుంటారు. కాని వారి ఈ ప్రయత్నం వారికి ఎలాంటి తెజస్సును ప్రసాదించదు. " బాధలు ఉంటాయి. కాని వాటి వలన వారికి ఎలాంటి తెజస్సు లభించదు. " వారికి మనస్సుకు ఎలాంటి తృప్తి, సంతోషం కలుగదు. పైగా వారి అంతరంగికము చెడిపోతుంది. వారి శారీరక ఆసనాలు చేస్తుంటారు, కాని వాటి అనుబంధము అంతరంగికముతో తక్కువ ఉండును. పైగా వారి ఆధ్యాత్మికతపై ఇవి ఎలాంటి ప్రభావం చూపవు. అందుకే అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా తెల్పినాడు. (హజ్: 38) అనగా అల్లాహ్ తాలా వరకు మీరు బలి ఇచ్చే జంతువు మాంసం గాని, వాటి రక్తం గాని చేరదు. కేవలం మీ నిష్టాపరతయే చేరుతుంది. వాస్తవమేమనగా అల్లాహ్ తాలా చిలుకను ఇష్టపడడు, కేవలం ఫలమునే ఇష్టపడును." కేవలం బాహ్యపరమైన మాటలు, తళకులు, మెరుపులు కాదు కావలసింది. కేవలం ఫలము మాత్రమే. మరల అల్లాహ్ తాలా ఇలా తెల్పుచున్నాడు. " ఇక్కడ తలెత్తు ప్రశ్న ఏమిటనగా, ఒకవేళ మాంసం, రక్తం అల్లాహ్ తాలా వరకు చేరకుండా కేవలం నిష్టాపరతయే చేరినప్పుడు మరి ఇలా బలి ఇవ్వవలసిన అవసరమేమిటి?. అదే విధముగా నమాజ్ మరియు ఉపవాసములు ఆత్మకు సంబంధించినవైనచో మరి బాహ్యముగా ఎందుకు చేయాలి?." నమాజ్ సల్పవలసిన మరియు ఉపవాసములు ఉండవలసిన అవసరం ఏమిటి?. మేము అల్లాహ్ తాలా ముందు మోకరిల్లుచున్నాము అని మనస్సులో ప్రేరణ కల్గినచో చాలును కదా!, ఆత్మలో ఒక ఉత్సాహం పుట్టినచో సరిపోవును కదా?. "అందుకు సమాధానం ఏమిటనగా, ఎవరైతే శరీరముతో పనిచేయడం వదిలివేస్తారో వారి ఆత్మ వారి మాట వినదు. జీవితపరమార్ధమైన భక్తి పారవశ్యంలు, నిష్టాపరత వారిలో ఏర్పడదు. " ఒకవేళ కష్టించి పనిచేయనిచో ఆత్మను శరీరముకు అనుగుణముగా నడుపించుకోలేవు. అందుకే భక్తి, శ్రద్ధలు సరిగా కలుగవు. ఏ అవసరం వచ్చిన అల్లాహ్ ముందే మోకరిల్లవలెను, అతనినే ఆరాధించవలెను, అతనికు భక్తుడను కావలెననే ఆలోచన కూడ వారిలో కలుగదు. జీవిత ముఖ్యోద్దేశము కూడ శారీరక పరంగా, ఆత్మపరంగా ప్రార్థనలు చేయాలి. భక్తి పారవశ్యంను పెంపొందిచుకోవాలి. మనకు ఏ అవసరము వచ్చినను కేవలం అల్లాహ్ తాలా ఎదుటనే మోకరిల్లవలెననే ఆలోచన కూడ కలుగవలెను. అతని భక్తుడుగానే మారాలి, అతనినే ఆరాధించాలి. ఈ రెండు విషయములు లేనిచో జీవిత పరమార్ధంను సాధించలేరు. " కేవలం బాహ్యముగా ప్రార్థనలు చేయుచూ ఆత్మను ఆ ప్రార్థనలలో భాగస్వామిని చేయనివారు కూడ చాలా భయంకరమైన తప్పును చేయుచున్నారు. వైరాగ్యులు ఈ కోవకు చెందినవారే. అల్లాహ్ తాలా శరీరానికి, ఆత్మకు ఒక అనుబంధమును ఏర్పర్చినాడు. అందుకే శరీర ప్రభావం ఆత్మపై పడుతుంది. మొత్తానికి శరీర పరంపర, ఆత్మ పరంపర రెండు సమానముగానే నడుస్తుంటాయి. ఆత్మలో భక్తి పారవశ్యం కల్గినప్పుడు శరీరములో కూడ భక్తి పరావశ్యం ఏర్పడును. అందుకే ఆత్మలో వినయ, విధేయతలు ఏర్పడినప్పుడు శరీరంపై కూడ వాటి ప్రభావం స్వయముగా ఏర్పడుతుంది. శరీరంపై ఒక ప్రత్యేక ప్రభావం ఏర్పడినప్పుడు అది ఆత్మపై కూడ ప్రభావం చూపుతుంది."


(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 420-421)

అందుకే ఈ రెండు కలసి పరస్పరం ముందుకు వెళ్ళాలి. అందుకు బాహ్యముగా చేయు ప్రార్థనలు, త్యాగాలు కూడ తమ నిష్టాపరత స్థాయిని పెంచునట్లుగా, తమ ఆత్మను సంస్కరించు కొనునట్లుగా, తమ హృదయమును పరిశుభ్ర పర్చుకొనునట్లుగా ఉండవలెనని అల్లాహ్ తాలా విశ్వాసులను ఆదేశించెను.

నిష్టాపరత అనగా ఏమిటి?. మన జీవిత లక్ష్యం. మన నమాజ్‌లను, మన త్యాగాలను అల్లాహ్ తాలా ఆస్థానములో స్వీకరింపజేయు సాధానం. ఈ విషయంను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎంతో విశ్లేషణాత్మకముగా అనేక రచనలలో, ఉపన్యాసాలలో తెల్పినారు. ఒక సందర్భములో నిష్టాపరత నిబంధనను ప్రస్తావిస్తూ వారిట్లనిరి: " నిష్టాపరుల కొరకు గల నిబంధన ఏమిటనగా, వారు తమ జీవితమును ఎంతో సాధారణముగా, పేదరికముగా కొనసాగించవలెను. ఇది నిష్టాపరతకు చెందిన ఒక నిబంధన, దీని ద్వారా మనము అనవసరపు కోపమును తగ్గించుకోవచ్చును. పెద్దపెద్ద విజ్ఞతశీలురులు, సత్యవంతుల చివరి మరియు గమ్యస్థావరం కోపము నుండి రక్షించుకోవడమే." కోపాన్ని అణుచుకోవడం, కోపం నుండి రక్షించుకోవడం ఎంతో కఠిన సాధనం. పెద్దపెద్ద విజ్ఞతశీలురులు, సత్యవంతులకు కూడ కష్టతరమే. "అదే విధముగా కోపముతో పాటు గర్వము, పొగరు కూడ వచ్చును." మానవునికి కోపం ఎందుకు వస్తుంది?. ఎందుకనగా, అతనిలో కొన్ని సార్లు గర్వము, పౌరుషం ఏర్పడుతాయి. అతడు ఇతరులను తమ కంటే తక్కువ వారిగా భావించును, ఇతరుల కంటే తనను తాను గొప్పవాడినని భావించుకుంటాడు. ఇతరుల చిన్నపాటి పొరపాటుకు కూడ అతనికి కోపం పరుగెత్తుకొని వస్తుంది. అందుకే కోపం కూడ గర్వము, గొప్ప వాడిననే భావన వలన వస్తుంది. " మానవుడు తనను ఇతరుల కన్న గొప్పవాడిగా భావించుకున్నప్పుడే అతనికి కోపం వస్తుంది. "

కావున ఎవరైతే తొందరగా ఆగ్రహం చెంది కొట్టుకొనుటకు, తిట్టుకొనుటకు ముందుకు వచ్చెదరో వారు ఈ విషయంలో ఒక్కసారి ఆలోచించుకోవాలి. అది కుటుంబంలోని తగాదలే కావచ్చును లేదా భర్య, భర్తల మధ్య ఏర్పడిన కలహాలే కావచ్చు లేదా తమ చుట్టు ఉన్న వారితో ఏర్పడిన గొడవలే కావచ్చు ప్రతి ఒక్కరు ఈ విషయంలో ఇటు వైపు ప్రత్యేక శ్రద్ధను కనబర్చాలి. ప్రత్యేకించి ఈ బలినిచ్చు పర్వదినమున మనము మన కోపాన్ని అణిచివేసుకోవడానికి ప్రయత్నించాలి. ఎందుకనగా మానవుడు ఇతరుల కన్న తనను తాను గొప్పగ భావించుకున్నప్పుడే కోపం వస్తుంది.

మరల ఇట్లనిరి: "నా జమాఅత్ సభ్యులు పరస్పరం ఒకరు చిన్నవారు, మరొకరు గొప్పవారని భావించుకోడవంను గాని ఒకరు మరొకరిపై గర్వమును ప్రదర్శించుటను గాని, చులకన భావనతో చూడడం గాని నేను ఆశించడం





లేదు. ఎవరు గొప్పవారు, ఎవరు తక్కువవారు అనేది అల్లాహ్ తాలాకు తెలుసు. ఇది కూడ ఒక రకమైన గర్వము. ఎవరిలో ఈ విధమైన గర్వము ఉండునో వారిలో ఇది భీజం వలే పెరిగి, పెద్దదై అతనిని ఎక్కడ నాశనం చేస్తుందో అనే భయం కల్గుతుంది. కొందరు వ్యక్తులు గొప్పవారిని కలిసినపుడు ఎంతో వినమ్రతను ప్రదర్శిస్తుంటారు." ఎంతో గౌరవముగా, మర్యాదతతో కలుస్తుంటారు. " కాని సాధారణ మానవుని ఆవేదనను సాధరణముగా ఆలకించి, అతనికి ఆనందమును కల్పించువాడే అసలైన గొప్పవాడు.
అతని మాటను గౌరవించాలి. ఎదుటి వారికి బాధ కల్గించు ఎలాంటి చులకన పదాలు నోటి నుండి రాకూడదు. అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు.
**వలా తనాబజూ బిల్ అల్ఖాబ్. బిఇసల్ ఇస్మల్ ఫుసూకు బఅదల్ ఈమాన్, వమన్‌లం యతుబ్ ఫ ఉలాయిక హుముజ్జాలిమూన్.**

(అల్ హుజ్‌రాత్: 12)"

అనగా ఒకరు మరొకరి నామమును చెరుచుచూ పిలువరాదు. విశ్వాసము తరువాత అవిధేయత కళంకము తగలుట దుష్టత్వము. పశ్చత్తపులు కాని వారే అన్యాయులు. మరల ఇట్లనిరి: "మీరు ఒకరు మరొకరిని చెరుచుచూ పిలువరాదు. ఇది దుష్టులు, దుర్మార్గుల చర్య. ఒక వ్యక్తి మరొక వ్యక్తిని చెరచుచూ పిలిచినచో అతడు కూడ అలా పిలువబడనంత వరకు మరణించడు. తమ సోదరులను చులకన భావంతో చూడకుము. ఒకే చెలిమ నుండి అందరు నీళ్ళు త్రాగుచున్నప్పుడు ఎవరి అదృష్టములో ఎన్ని నీళ్ళు త్రాగవలెనని వ్రాసి ఉన్నదో ఎవరికి తెలియును. గౌరవనీయులు, సత్కార్యులు అనే భిరుదులు ప్రాపంచిక విధివిధానాల వలన లభించవు. మీలో నిష్టాపరుడే అల్లాహ్ దృష్టిలో అసలైన మహాత్ముడు. **ఇన్న అక్రమకుం ఇందల్లాహి అత్ఖాకుం. ఇన్నల్లాహ్ అలీముమ్ ఖబీర్.** (అల్ హుజ్‌రాత్ :14 )"

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 36. ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

అల్లాహ్ దృష్టిలో మీలో నుండి అందరికంటే ఎక్కువ నిష్టాపరుడే, అందరికంటే ఎక్కువ గౌరవనీయుడు, నిశ్చయముగా అల్లాహ్ సర్వజ్ఞుడు, సదా జాగరూకుడు.

స్వచ్ఛమైన జ్ఞానం వినయ, విధేయతలతోనే లభిస్తుందని, అందుకే మానవుడు సాధ్యమైనంత వరకు విధేయతతో అల్లాహ్ ఆస్థానములో మోకరిల్లవలెనని, అతనినే సాహయమును ఆర్జించాలని తెల్పుచూ మరల వారిట్లు తెల్పిరి: "నా దృష్టిలో పరిశుద్ధుడయ్యే ఒక మార్గం గలదు. ఇంతకు మించిన ఉత్తమమైన మార్గం మరొకటి ఉండదు. ఆ మార్గమేమనగా మానవుడు ఏ విషయంలో కూడ గర్వమును, పొగరును ప్రదర్శించకూడదు. జ్ఞాన పరంగా, వంశపరముగా, ఆర్థికపరముగా, అల్లాహ్ తాలా ఎవరికైన దృష్టిని ప్రసాదించినచో అంధాకారముల నుండి విముక్తి కల్గించు తేజస్సు ఆకాశం నుండే లభించునని గ్రహించును." వెలుగు ఉన్నప్పుడే బాహ్యాముగా కూడ మనము మన కన్నులతో చూస్తుంటాము. ఈ వెలుగు ఆకాశం నుండి లభించును. " మానవుడు ఎల్లప్పుడు ఆకాశ వెలుగు అవసరమును కల్గి ఉంటాడు. " అది ఆధ్యాత్మిక వెలుగే అయినను లేదా బాహ్యాపరమైన వెలుగే అయినను. " ఆకాశం నుండి సూర్యుని వెలుతురు రానంత వరకు కన్నులు కూడ సరిగా చూడలేవు. అదే విధముగా అన్ని రకాల అంధాకారములను దూరం చేయునట్టి ఆధ్యాత్మిక వెలుగు " హృదయాల వెలుగులు హృదయపు అంధాకారములను దూరం చేయును. " నిష్టాపరత, నిర్మలత్వపు పుట్టించు వెలుగులు ఆకాశం నుండి వస్తాయి." నిష్టాపరత, నిర్మలత్వంతో కూడిన వెలుగులు హృదయాలలో పవిత్రతను, పరిశుద్ధతను పెంచి హృదయపు అంధాకారములను దూరం చేస్తుంది. మరల ఇట్లనిరి: " నేను నిజాన్ని తెల్పుచున్నాను. మానవుని, నిష్టాపరత, విశ్వాసం, ప్రార్థనల భాగ్యం, పవిత్రత ఇవన్నియు ఆకాశం నుండే వచ్చును. ఇది దేవుని అనుగ్రహముపై ఆధారపడి ఉండును. అతడు కోరుకున్నచో వీటికి స్థిరత్వమును కల్పించవచ్చును. లేదా కల్పించకపోవచ్చును. కావున మానవుడు తన మనస్థత్వంను నలిచివేస్తు, తనకంటూ ఏప్రత్యేకత లేదని భావించడమే అసలైన విజ్ఞానం. అంతేగాకా దేవుని సన్నిదిలో మోకరిల్లుచూ వినయ, విధేయతలతో దేవుని అనుగ్రహములను వేడుకోవలెను. ఉద్రేకపూరిత మనస్సును కాల్చివేయు విజ్ఞాన వెలుగును ప్రసాదించమని వేడుకోవలెను. అది లోలోపల ఒక వెలుగును, సత్కార్యములు చేయుటకు కావలసిన శక్తిని, ఉత్సాహమును సృష్టిస్తుంది. " విజ్ఞానజ్యోతి ఉన్నప్పుడే మనస్సు యొక్క మనోవాంచలను కాల్చివేస్తుంది. అన్ని రకాల వెలుగుల కోసం, సత్కార్యములను ఆచరించడం కోసం కావలసిన శక్తిని, తాపమును, ఉద్రిక్తతను హృదయములో పుట్టిస్తుంది. "ఒకవేళ అతని అనుగ్రహముతో అందులో నుండి కొంత భాగం లభించినచో, ఏదో సమయంలో ఏదో రకమైన దృక్పథం మరియు హృదయ పరివర్తనం లభించినచో అందుకు గర్వమును ప్రదర్శించకుండా వినయ, విధేయతలతో మిక్కిలి అభివృద్ధి చెందాలి. " అల్లాహ్ తాలా అనుగ్రహించడం వలన హృదయాలు తెరుచుకున్నచో, హృదయాలలో కాంతి నిండినచో, మానవుని హృదయ కాంతులు క్రమక్రమముగా వెలుగొందుచున్నచో అతనిలో వినయ విధేయతలు పెరుగవలెను. " ఎందుకనగా ఏ స్థాయి మేరకు మానవుడు తనకు తాను చిన్నవాడిగా భావించుకొనునో అదే స్థాయిలో అతనికి వెలుగునిచ్చుటకు, శక్తిని కల్పించుటకు అల్లాహ్ తాలా వెలుగులు, అనుకూల స్థితులు క్రిందికి దిగివచ్చును. ఈ అభిమతంను ఒకవేళ మానవుడు అనుసరించినచో అల్లాహ్ తాలా అనుగ్రహం వలన అతని గుణగణాలలో మార్పు చోటు చేసుకొనును. ప్రపంచములో మానవుడు తనను తాను ఏదో విధముగా భావించుకోవడం కూడ ఒక రకమైన గర్వమే అనబడుతుంది. అది స్థిరముగా ఉంటుంది. ఒకస్థాయికి చేరుకున్న తరువాత అతడు ఇతరుపై శాపనర్థాలు పెట్టటడం, ఇతరులను హీనులుగా చూడడం ప్రారంభించును. నేను ఈ విషయాలను పదే పదే ఎందుకు తెల్పుచున్నాననగా, నేడు ప్రపంచములో కనుమరుగైన స్వచ్ఛమైన విజ్ఞానమును, స్వచ్ఛమైన నిష్టాపరతను, పవిత్రతను అల్లాహ్ తాలా ఈ జమాఅత్ ద్వారా మరల పునరుద్దరింప జేయాలని కోరుకుంటున్నాడు. సాధారణముగా ప్రపంచములో గర్వము వ్యాపించిపోయినది. పండితులు వారి పాండిత్యంలో విర్రవీగి పోవుచున్నారు. అజ్ఞానులను చూడగానే వారి స్థితి మరోవిధముగా మారిపోవుచున్నది. మానవ సంస్కరణోధ్యమమును పూర్తిగా ప్రక్కన పెట్టారు. వారి ఉద్దేశాలు, లక్ష్యాలు కేవలం వారి వ్యక్తిగతాలకే పరిమితమై పోయాయి. అందుకోసమే వారి ఆసనాలు, ప్రదర్శనలు ప్రవక్తృత్వ విధానాలు దాటి అర్రా ప్రార్థనల వంటివి మరో విధానాలుగా రూపాంతరం చెందాయి." నేడు అనేకులు అనేక విధాలైన ప్రార్థన విధానాలను, స్మృతులను ఆచరింపజేస్తున్నారు. తమను తాము ఉలమాలుగా, సూఫీలుగా భావిస్తునే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసి చూపని ఎన్నో ఆచారాలను ఆచరణలోకి తెచ్చారు. " హృదయాలను పరిశుభ్రం చేసుకోవాలనే ఆలోచనయే వారికి లేదు. కేవలం వారి శరీరాలే మిగిలినవి. అందులో ఆధ్యాత్మికత కూడ ఏ మాత్రంలేదు. ఇలాంటి విధానాలు హృదయాలను పరిశుభ్రం చేయలేవు. ఎలాంటి సత్యమైన విజ్ఞానజోతి వెలుగును వెలిగించలేవు. నేటి కాలం పూర్తిగా ఖాళిగా ఉంది. ప్రవక్తల విధానంను అనుసరించడంను పూర్తిగా వదిలి వేశారు. కావున ఆ ప్రవక్తుత్వ కాలం మళ్ళీ రావాలని, పరిశుద్ధత, పవిత్రత మరల స్థిరపర్చాలని అల్లాహ్ కోరుకుంటున్నాడు. కావున వాటిని అతడు ఈ జమాఅత్ ద్వారనే పునరుద్ధరించాలని ఆశిస్తున్నాడు."

కావున ఇది చాలా పెద్ద బాధ్యత. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్ సభ్యులమైన మనతో ఆశిస్తున్న నిష్టాపరతను కల్పించుకోవలెను. మరల వారిట్లు తెల్పిరి:

" ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహివసల్లం ఏ విధానము చూపెనో, ఆ విధానము ద్వారా స్వచ్ఛమైన సంస్కరణ వైపు శ్రద్ధ చూపడం మన ప్రథమ బాధ్యత."

(మల్ఫూజాత్ సంపుటి7, పుట 276-278)

జమాఅత్ సభ్యులు నిష్టాపరతను అవలంభించాలని హితోపదేశం చేస్తూ మరొక సందర్భములో వారిట్లనిరి: "నా జమాఅత్‌లో లెక్కింపబడు ఓ ప్రజలారా!. మీరు నిజాయితితో నిష్టాపరత మార్గాలను అనుసరించినప్పుడే మీరు నా జమాఅత్ వారని ఆకాశంలో లెక్కింపబడుదురు. కావున మీరు అల్లాహ్‌ను చూస్తున్నట్లుగా మీ ఐదు పర్యాయముల నమాజ్‌లను ఎంత

భక్తిశ్రద్ధలతో సల్పుము. దేవుని కొరకు మీ ఉపవాస దీక్షలను ఎంతో నియమ నిబంధనలతో పూర్తి చేయుము. జకాత్‌కు అర్హులైన వారందరు తప్పకుండా జకాత్ చెల్లించగలరు. హజ్‌యాత్రకు అర్హత కలిగి ఎలాంటి అవరోధములు లేనివారు హజ్‌యాత్రను పూర్తి చేయుడు. పుణ్యకార్యములను ఎంతో శ్రద్ధతో, జాగ్రతగా ఆచరించుడు. చెడును అసహియించుకుంటూ వదిలి వేయుము. నిష్టాపరతలేని ఏ ఆచరణ అల్లాహ్ సన్నిధిలో ఆమోధయోగ్యము కాదు. అన్ని సత్కార్యములకు మూలం నిష్టాపరతయే. ఏ ఆచరణలో ఈ మూలం ఉండునో ఆ ఆచరణ ఎన్నడు వృదా కాదు. "

(కిష్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19,పుట 15)

హదీసులో కూడ గలదు. ఇన్నమల్ ఆమాలు బిన్నియాత్.

(సహి బుఖారి, కితాబుల్ అల్ వహి, బాబ్ కైఫ కాన బదఅల్ వహి. 1)

అనగా ఆచరణలన్నియు సంకల్పంపైనే ఆధారపడి ఉన్నవి. ఒకవేళ మంచి సంకల్పంతో పని చేసినచో అల్లాహ్ తాలా మంచి ఫలితమును ఇచ్చును. ఒకవేళ చెడు సంకల్పంతో పని చేసినచో అల్లాహ్ శిక్షించును. " గత విశ్వాసులను పరీక్షించినట్లుగానే రకరకాల బాధలు, కష్టాల ద్వారా మిమ్ములను పరీక్షించవచ్చును. కావున జాగ్రతగా ఉండుడు, వంచిచబడకుము. ఆకాశముతో మీకు పటిష్టమైన పట్టు ఉన్నచో భూమండలం మిమ్ము ఏమి చేయలేదు. మీకు ఎప్పుడు నష్టం కల్గిన అది మీ స్వీయ కర్మలతోనే గాని శత్రువుల చేతుల ద్వారా కాదు. ఒకవేళ ఈ భూమండలంపై మీ పరువు మొత్తం పోయినను అల్లాహ్ తాలా మీకు ఎన్నడు అంతం కాని పరువు ప్రతిష్టలను ప్రసాదించును. అందుకే నీవు అతనిని వదిలి వేయకుము. చూడండి, మీ కంటూ ఒక స్వచ్ఛమైన దేవుడు ఉన్నాడని నేను ఎంతో ఆనందముతో మీకు శుభవార్తను అందిస్తున్నాను. ఒక రకముగా అందరు అతని ప్రాణులే అయినను, కాని అతనిని ఎన్నుకొనిని వాడినే అతడు ఎన్నుకొనును. అతని వద్దకు వచ్చిన వారి వద్దకే అతడు వెళ్ళును. అతనిని గౌరవించిన వారికే అతడు గౌరవం నిచ్చును. " (కిష్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 15)

కావున అల్లాహ్ తాలాతో అనుబంధమును పెంచుకునప్పుడే అతడు గౌరవించును. మీ చెందకు చేరును, మీ దుఆలను స్వీకరించును. ఈ స్థితిని మనలో ప్రతి ఒక్కరు పొందుటకు ప్రయత్నించాలి. తద్వారా మనమందరం అల్లాహ్ తాలా యొక్క కటాక్షముల క్రిందికి వచ్చెదము. ఆపై ఆకాశముతో పటిష్టబంధమును ఏర్పర్చుకున్న వారమగుదుము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎంతో ఆవేదనతో తన ఒక సువార్తవాణి నిష్టాపరత ప్రామాణికమును పెంచుకొను విషయంను గూర్చి తెల్పుచూ వారిట్లనిరి: " నిన్న (అనగా జూన్ 22, 1889) అనేక సార్లు అల్లాహ్ తాలా నుండి ఈ విధముగా సువార్త వాణి అందినది. మీరు నిష్టాపరులు కండి, నిష్టాపరతతో కూడిన అతి సూక్ష్మమారాగలను అవలంభించినచో అల్లాహ్ తాలా మీకు తోడుగా నిలుచును." మరల ఇట్లనిరి: " మన జమాఅత్ సభ్యులు పవిత్రతను, పరిశుద్ధతను అవలంభించుటకు నేను ఏమి చేయాలి అని నా మనస్సు ఆవేదన చెందుచున్నది. నేను ఎంతగా దుఆ చేస్తాననగా, దుఆలు చేస్తుండగా బలహీనత చేకూరుతుంది. కొన్ని సందర్భములలో సొమ్మసిల్లిపడడమే కాకుండా తనువు చాలించు స్థితికి చేరుకుంటున్నది. ఎప్పటి వరకైతే ఒక జమాఅత్ దేవుని దృష్టిలో నిష్టాపరతగల జమాఅత్ గా గుర్తించబడదో అప్పటి వరకు దేవుని సహాయ సహకారములు అందవు."

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 303 ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

కావున ఈ విషయాల వైపు ప్రత్యేక శ్రద్ధను చూపించవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బాధను అర్థం చేసుకొంటూ స్వచ్ఛమైన నిష్టాపరతను హృదయములో కల్పించుకొను భాగ్యమును అల్లాహ్ తాలా మనకు ప్రసాదించుగాకా!. మన ప్రార్థనలు, మన త్యాగాలు కేవలం అల్లాహ్ తాలాకే చెందినవై ఉండాలి. అల్లాహ్ తాలా యొక్క స్వచ్ఛమైన విజ్ఞానమును సాధించువారము మనము కావలెను. అల్లాహ్ తాలా పట్ల అభిమానంను చూపించు వారలము కావలెను. అల్లాహ్ తాలా ఇందుకు మనకు అవకాశమును కల్పించుగాకా!. (ఆమీన్).

ఖుత్బా సానియా తరువాత మనం దుఆ చేయుదుము. దుఆలలో దైవమార్గములో బంధీలైన వారిని గుర్తుంచుకొనుము. అల్లాహ్ తాలా కోసం వారు ఖైదీలుగా జీవిస్తున్నారు. ధర్మమనకు ప్రపంచముపై ప్రాధాన్యత నివ్వడం వలన వారు ఈ త్యాగాలను చేయుచున్నారు. అల్లాహ్ తాలా వారిని త్వరగా విడిపించుగాకా!. జమాఅత్ వలన వ్యాజ్యములలో చిక్కుకున్న వారిని కూడ అల్లాహ్ వారి వ్యాజ్యముల నుండి వారిని రక్షించునుగాకా!. అహ్మదియ్యత్ వలన ఏ చిన్న సమస్యలలో చిక్కుకున్న పాకిస్తాన్ మరియు దీవులలో ఉన్న అహ్మదీయులైనా, అదే విధముగా ప్రపంచ నలుమూలలో ఉన్న అహ్మదీయులైనా అందరి కోసం దుఆలు చేయండి. జమాఅత్ ప్రగతి పథంలో ముందుకు సాగడం కోసం, నిష్టాపరతతో కూడిన ప్రామాణికమును పెంచుకొనుటకు కూడ దుఆ చేయగలరు. అల్లాహ్ ముస్లిం సమాజంకు తెలివి తేటలు ప్రసాదించాలని కూడ దుఆలు చేయగలరు. భక్తిపారవశ్యంను, హజ్ విశిష్టతలను , త్యాగాల వాస్తవికతను అర్థం చేసుకుంటూ నేటి కాలపు ఇమాం బైఅతలో చేరి అల్లాహ్ తాలా ప్రీతిని పొందువారు కావలెనని దుఆలు చేయగలరు. ఖుత్బా సానియా తరువాత దుఆ చేయబడును.

ఖుత్బా సానియా మరియు దుఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా ఇలా శుభాకాంక్షాలు తెల్పిరి.

అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహ్. అందరికి "ఈద్ ముబారక్" పర్వదిన శుభాకాంక్షాలు. అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహ్.

## ప్రత్యేక ప్రార్థనల విజ్ఞాపణ

అసత్య కేసులలో చిక్కింపబడి సంవత్సరముల కొలది ఖైదీలుగా పాకిస్తాన్ జైళ్ళలో ఉన్న మన పీడిత అహ్మదీయులందరిని అల్లాహ్ తాలా తన అనుగ్రహముతో గౌరవప్రదంగా విడుదల చేసి వారందరికి తన కరుణ, కటాక్షములతో రక్షణ కల్పించుచు వారికి తారస పడే దుష్టముల నుండి రక్షించు గాక ! ఆమీన్

జమాఅత్ సభ్యులందరు ఇందు కొరకు ప్రత్యేక దుఆలు చేయగలరు,

***"అల్లాహుమ్మ ఇన్నా నజ్అలుక ఫీ నుహూరిహిం వనవూజుబిక మిన్ షురూరిహిం"***

**బదర్ తెలుగు వార పత్రిక పాఠకులకు ముఖ్యగమనిక:-**

సయ్యద్నా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి అనుమతితో బదర్ తెలుగు వార పత్రిక వార్షిక చందాను పెంచడం జరుగుతుంది. నూతన మార్పుల తరువాత ఈ పత్రిక వార్షిక చందా 500 రూ॥ గా నిర్ణయించడమైనది. ఈ నిర్ణయిత చందా ఏప్రిల్ 2018 నుండి అమలులోకి వచ్చును. పేపర్, ప్రచురణ, తంతి తపాల మొ॥ వాటి ఖర్చులు పెరిగినందున తప్పని పరిస్థితులలో ఈ నిర్ణయం తీసుకోబడింది. కావున బదర్ తెలుగు వార పత్రిక పాఠకులకు చేయు విన్నపం ఏమనగా ఈ సంవత్సరం నుండి నూతనంగా నిర్ణయించబడిన చందాను చెల్లించుటకు ప్రయత్నించగలరు. అదే విధముగా బదర్ వార పత్రిక సంచాలకులకు, ప్రతి నిధులకు తెలియజేయు నదేమనగా ఈ నూతన ఆర్థిక సంవత్సరము నుండి పాఠకుల వార్షిక చందాను 500 రూ॥లుగా పరిగణలోకి తీసుకుంటు వారి నుండి సేకరించగలరని విన్నపం. ఇట్లు

**మేనేజర్ బదర్ వార పత్రిక ఖాదియాన్.**

(12వ పేజి తరువాత చదువుము. )

తీర్పులు. ఎందుకనగా ఈ కాలమునకు అల్లాహ్ తఆలా వారిని హకమ్ అనగా నిర్ణయాధికారి, అదల్ అనగా న్యాయమూర్తిగా నియమించి పంపెను. ఏ పని ధర్మబద్ధమో ఏది కాదో వారు ప్రపంచానికి సూచించిరి.

ఈ ప్రాథమిక బోధన మేరకు పవిత్ర ఖుర్ఆన్, హదీస్, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పద్ధతిలో మనకు లభించని విషయమును మనము దురాచారముగా భావించవచ్చును. దానిని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉత్తరాధికారులు కూడ చేసిచూపలేదు. తాను తప్పనిసరిగా చేయాలని కాక తన తాతముత్తాతలు చాలా కాలము చేయుచువచ్చినందున చేయుచున్న పని లేదా స్వార్థము కొరకు లేదా సమాజములో అమర్యాదకు గురికాకుండా గౌరవము పొందుటకు చేయబడినది దురాచారమనబడును.

ఇంతగా హెచ్చరించినను ముస్లిములు సమయము గడుస్తున్న కొద్దీ అల్లాహ్ తఆలా గ్రంథము, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పద్ధతిని విడిచి ధర్మములో అనేక రకాల దురాచారములను చేర్చుకొని ఇస్లాం పవిత్ర బోధనలను కలుషితం చేశారు. దుర్మార్గమైన ఈ రాత్రి సుదీర్ఘ కాలమును గుడుపుకొంటూ వెయ్యి సంవత్సరములకు చేరినప్పుడు దురాచారముల దుమ్ము ధూళిని తొలగించి ఇస్లాం అందమైన, ప్రకాశవంతమైన ముఖమును ప్రపంచానికి చూపుటకు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బానిసత్వములో ఈ కాలపు నిర్ణయాధికారి, న్యాయమూర్తిని మసీహ్ మౌఊద్‌గా నియమించి పదునాలుగవ శతాబ్ద ఆరంభములో పంపెను. వారి ద్వారా ధర్మ పునర్నిర్మాణము, సున్నత్ నవీకరణ, ఖుర్ఆన్ ప్రభుత్వము ఏర్పడును. ఆలోచనా విధానములు మరల మార్చబడును. అల్లాహ్ తఆలా స్థాపించిన పద్ధతే ఆచరించబడును.

దైవ సంస్థను స్థాపించుచు వారు అలైహిస్సలాం అల్లాహ్ తఆలా ఆదేశము పొంది మొదటి సారి బైఅత్ స్వీకరించినప్పుడు బైఅత్ నిబంధనలలో ప్రాథమిక నిబంధనగా ఇట్లు సూచించిరి.

"ఇస్లాం విరుద్ధ ఆచార వ్యవహారములకు దూరముగా నుండి పవిత్ర ఖుర్ఆన్ ఆదేశాలను పూర్తిగా పాటించును. అల్లాహ్ ప్రవక్త ఆదేశాలను తమ జీవిత సూత్రాలుగా చేసికొనును."

వారిట్లనిరి. "నేడు మేము చాలా స్పష్టముగా తెలుపుచున్నాము. అన్యారాధన, దురాచార పద్ధతులను వీడి ఇస్లాం మార్గమును అవలంభించుటయే సన్మార్గమనబడును. తద్వారా మానవుడు నేరుగా స్వర్గములో ప్రవేశించును."

(మజ్మూల ఇష్తిహారాత్ సంపుటి 1 పుట 84)

ప్రియమైన సోదరీమణులారా! ఈ కాలపు ఇమామ్ మనలను తన వృక్షపు సశ్యశ్యాలమైన శాఖలని సంబోధించినందుకు మనమెంతో అదృష్టవంతులము. ఈ వృక్షమును ఎల్లప్పుడు సశ్యశ్యామలముగా యుంచుట మన కర్తవ్యము. దురాచారములు చెదలు వంటివి. లోలోపల అవి వృక్షమును అంతము చేయును. వాటి నుండి మోక్షము పొందుటకు వారి మార్గదర్శకాలను పాటించుట మన కర్తవ్యము. ప్రతి దురాచారమును పునాది నుండి పీకివేయుము. నిజమైన, స్వచ్ఛమైన ఇస్లామీయ సమాజము ప్రపంచములో మరల స్థాపితమగుటకు మనము ప్రతి దురాచార గుర్తులను మన జీవితముల నుండి తీసివేయవలెను.

దుఃఖము లేదా సంతోషము వంటి సందర్భములలోనే సమాజ ఒత్తిడి మానవున్ని దురాచారములను ఆచరించుటకు అన్నిటికంటే ఎక్కువ ప్రేరేపించును. అప్పుడు స్వయముగా అతని భావాలలో కూడ దురాచారముల బానిసత్వము ఉప్పొంగును. కాని తన ఇష్టమును అల్లాహ్ తఆలా ఇష్టము ప్రకారము చేయుటకు ఒక విశ్వాసికి ఇదే ఉత్తమమైన సమయము. మానవ పుట్టుక నుండి సమాధి అయ్యేంత వరకు ప్రతి విషయమును ఎంతో చక్కగా వివరించినందుకు దయామయుడైన అల్లాహ్ తఆలా కొరకు ప్రాణాలర్పింతుముగాక! మహా దయాసాగరునికి సుఖ శాంతులు కలుగుగాక!

బాలుడు జన్మించినప్పుడు మన పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం బోధనానుసారము అల్లాహ్ తఆలా ఆస్థానములో పవిత్ర సంతానము కొరకు దుఆలు చేయు, దానధర్మములతో కృతజ్ఞత తెలుపు సందర్భము. ఈ సందర్భమున వారు బోధించిన పవిత్ర సాంప్రదాయములు ఇట్లు గలవు. అజాన్, ఇఖామత్, తల వెంట్రులు తీయుట, పవిత్ర నామము పెట్టుట, సున్తీ చేయుట, అఖీఖ చేయుట గలదు. ఈ పవిత్ర సాంప్రదాయములకు విరుద్ధమైన ప్రతి ఆచారాము అది ఏ మొక్కుకు సంబంధించినను లేదా ఆనందమును నిర్వహించు వేడుకకు సంబంధించినను తొలగించదగ్గది.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధించినది ఆచరించుము, వారు నివారించిన దాని నుండి దూరముండుటయే శాసనమనబడును."

(మల్ఫూజాత్ సంపుటి 3 పుట 128)

ఆంగ్లేయుల అనుసరణలో భాగంగా మనలో పాతుకుపోయిన దురాచారము న్మదినము జరుపుకొనుట. అనగా బాలుడు పుట్టిన రోజును జరుపుకుంటారు. ఈ సందర్భమున కొన్ని ప్రాంతములలో కొందరి కుటుంబములలో వేలాది రూపాయలు వృథా చేస్తారు. జన్మ దినము గురించి హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహిమహుల్లాహ్ గారితో ప్రశ్న అడగగా వారిట్లనిరి. "తన పుట్టిన రోజు జరుపుకున్న ప్రవక్త ఎవరైనా యున్నచో నాకు తెలుపగలరు. అల్లాహ్ తఆలా ప్రవక్త లేదా అతని ఉత్తరాధికారులు లేదా సన్నిహితులు ఎన్నడైనా తమ పుట్టిన రోజును జరుపుకున్నారా? నిశ్చయుగా వారిలో ఎవరు జరుపుకోలేదు. వారి పుట్టుక మన పుట్టుక కంటే గొప్పదా లేక మన పుట్టుక వారి పుట్టుక కంటే గొప్పదా? మీ పుట్టుక దైవ ప్రవక్తల పుట్టుక కంటే ముఖ్యమా? కానే కాదు. ఆయా ప్రవక్తలు తమ జన్మదినమును జరుపుకోనప్పుడు అప్రధానమైన మీ జన్మదినమును మీరెందుకు జరుపుకోవాలి?"

(కరపత్రము జన్మదిన వేడుకలు ముద్రణ నజారత్ ఇస్లాహ్ ఈ ఇర్షాద్)

ఓ నా సోదరీమణులారా! దురాచారములకు విరుద్ధముగా ఉద్యమము మహిళలమైన మన చేతులలో గలదు. మన జీవితములే ప్రవక్తల నాయకులు హజ్రత్ ముహ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దానము. ఎందుకనగా పుట్టక సమయపు అన్ని దురాచారమలును మన మహా ప్రవక్త రద్దు చేయకున్నచో నేడు నేను మీరు బహుశా సజీవ సమాధి చేయబడియుండేవారము. వారి సల్లల్లాహు అలైహి వసల్లం ఉద్యమపూరిత సందేశము వల్లనే బలహీన, శక్తిహీన స్త్రీకి జీవితము ప్రసాదించడమే కాక పురుషున్ని ఎదురు ప్రశ్నించే ప్రోత్సాహము కల్పించెను. ఇటువంటి గొప్ప ఉపకారి సల్లల్లాహు అలైహి వసల్లం జీవితము ప్రసాదించు పద్ధతిని వీడి మనము మన సంతానము పుట్టినప్పుడు మూర్ఖత్వ, అన్యారాధనతో కూడిన దురాచారములను పాటించుదామా? కానే కాదు. దురాచారములను వీడుట ఎంతో ముఖ్యమైన విషయము. దీని గురించి మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం మనకిట్లు మార్గదర్శనము చేసిరి. అనగా పవిత్ర ఖుర్ఆన్ ప్రభుత్వమును సంపూర్ణ రీతిలో స్వీకరించుము. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పద్ధతిని ప్రతి విషయములో తమకు కార్యాచరణగా

మార్చుకోగలరు. తద్వారా ఈ తుది కాలపు స్త్రీ కూడ ఆరంభ కాలపు సత్యవంతుల అడుగుజాడలలో నడుచు దురాచారముల నుండి దూరమై శాంతియుత నగరమును స్థాపించును.

ఇంకా వివాహ సందర్భపు దురాచారములు గలవు. ఇవి మన నాగరికత, సంప్రాదయములలో ఎంతగా లీనమైపోయినవనగా వాటిని విడిచిపెట్టుట చాలా కష్టమైపోయినది. కాని అవి పూర్తిగా ఖుర్‌ఆన్ బోధనకు విరుద్ధముగా యున్నవి. ఇవన్ని నికాహ్, వివాహము, పెండ్లి చూపులు సందర్భమున చేయబడును. వివాహము సందర్భమున ఆనందోత్సాహము మంచిదే. కాని ఇటువంటి సందర్భములలో కూడ **కులూ వష్‌రబూ వలా తుస్‌రిఫూ** అనగా తినుము త్రాగుము కాని వృథా చేయకూడదని పవిత్ర ఖుర్‌ఆన్ బోధించెను.

అల్లాహ్ తఆలా మరో చోట ఇట్లనెను. **ఇన్నల్లాహ లా యుహిబ్బుల్ ముస్‌రిఫీన్** అనగా వృథా ఖర్చు చేయువారిని అల్లాహ్ తఆలా ఇష్టపడదు. ఇస్లాం సాదాతనమును నేర్పును. ప్రదర్శన, వెనుకాడుటను ఇష్టపడదు. కాని మనము వివాహములలో చాలా వరకు వృథా చేయడమే కాక అప్పులకు గురైనా సరే మనము తలకు మించిన ఖర్చులు చేయుటకు వెనుకాడము. ఇస్లామీయ నికాహ్‌లో వృథా యుండదు. ఒక సాదా పవిత్ర వేడుక ఇది. ఓ నా సోదరీమణులారా! అహ్మదీ తల్లుల కంటే గొప్ప ఆదర్శముగా మరెవరి వివాహ వేడుక జరుగును ? మన ప్రియమైన హ్రజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కుమార్తె హ్రజ్రత్ ఫాతిమా రజియల్లాహు అన్‌హా వివాహ వేడుకలో ఎంత గొప్ప విధముగా సాదాతనముండెను. చాలా సాదారణ పద్ధతిలో వధువును అలంకరించిరి. మృదువైన పరుపున స్నద్ధత, సాధారణ పద్ధతిలో వధువు గది అలంకరించబడెను. అలంకరించే వారిట్లు సాక్ష్యమిచ్చిరి. "ఫాతిమా కంటే గొప్ప వివాహ వేడుక మేఎమన్నడు చూడలేదు." (ఇబ్నె మాజ కితాబున్నికాహ్ బాబ్ అల్‌వలీమహ్)

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆధ్యాత్మిక సుపుత్రులు హ్రజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కుమార్తె హ్రజ్రత్ నవాబ్ ముబారక రజియల్లాహు అన్‌హా వివాహ వేడుక ఎలా జరిగినది. నవాబ్ ముహమ్మద్ అలీ ఖాన్ రజియల్లాహు అన్‌హు గారిట్లు తెలిపిరి. "చాలా సాధారణ పద్ధతిలో వివాహ వేడుక జరిగెను....మధ్యహ్నము రెండు గంటలకు హ్రజ్రత్ ఉమ్ముల్ ముమినీన్ స్వయముగా ముబారకహ్ గారిని వెంట తీసుకొని నా ఇంటికి వచ్చిరి....నమాజ్ తరువాత నేను రాగా నన్ను పిలిచి....నేను నా అనాథ కూతురును మీకు అప్పగించుచున్నాను అని చెప్పిరి...."(అస్‌హాబె అహ్మద్ సంపుటి 2 పుట 250)

సోదరీమణులారా! వివాహము సందర్భమున నిర్వహించే ఈ సాంప్రదాయములు లజ్న సమితి సభ్యురాలమైన మనకు సరిపోవును. వాస్తవానికి మనలో చేరిన కొన్ని ఆచారములు హిందూ సమాజము నుండి వచ్చినవి. మరికొన్ని పశ్చిమ సమాజమును ఆచరించుటలో భాగంగా చేరినవి. హిందూ సమాజములో స్త్రీకి వారసత్వములో ఎలాంటి హక్కు లేదు. అందువలన వరకట్న ఆచారము మొదలైనది. కాని ముస్లిం మహిళ వారసత్వమును పొందును. కనుక ఇస్లామీయ సమాజములో వరకట్నమునకు ఎలాంటి ఆస్కారము లేదు. బరీ ప్రదర్శన, అత్త, ఆడబిడ్డల వస్త్రములను చూపుట కూడ హిందువుల నుండి వచ్చినవే. మైదాకు సందర్భమున అంతము కాని ఆహార విందులు ఏర్పాటు చేయుట దురదృష్టవశాత్తు మనమే ఆవిష్కరించుకున్నాము. తహ్‌రీకె జదీద్ పిలుపులలో భాగంగా వివాహము సందర్భమున భోజన విందు నుండి కూడ నివారించబడెను. కాని మనము కూడ ఇతరులను అనుసరించుచు మైదాకు, విందులు, అలంకరణల ఒక అంతముకాని భారమును మోయుచున్నాము. ఇటువంటి వృథా పనులలో నిమగ్నమైనాము.

మన ప్రియతమ ఇమామ్ హ్రజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ మైదాకు వంటి దురాచారము గురించి ఇట్లనిరి. "మైదాకు అలంకరణ ఒక ఆచారము. దీనికి కూడ వివాహమంత ప్రాముఖ్యత ఇవ్వబడుచున్నది. ఈ సందర్భమున విందులు ఏర్పాటు చేస్తారు. కార్డులు ముద్రిస్తారు. వేదికలు అలంకరించబడును. ఇంతే కాక వివాహము కంటే చాలా రోజుల ముందే ఈ పరంపర మొదలగును. కొన్ని సార్లు వారాల కొద్దీ జరుగును. ప్రతి రోజు వేదిక అలంకరించబడును. నేడు ఇన్ని వంటలు వండినారు, ఇన్నిన్ని రకాల వంటలు వండినారని చర్చించుకుందురు కూడ. ఇవన్ని ఆచారములు మాత్రమే. ఆర్థిక స్థోమతి లేనివారిని కూడ ఇవి ఆవహించుకొన్నవి. ఇటువంటి వారు అప్పుల కూపంలో చిక్కుకుంటారు. అహ్మదియేతరులు వీటిని ఎలాగు చేస్తారు. కాని ఇప్పుడు కొన్ని అహ్మదీయుల కటుంబములలో కూడ ఈ పనికిమాలిన, అనవసర ఆచారములు ఆచరించబడుచున్నవి. లేదా కొన్ని కుటుంబములు ఇందులో పాల్గొంటున్నవి. ఈ కాలపు ఇమామ్ ఆదేశమును విని ఈ ఆచారాముల నుండి దూరముండే బదులు సమాజమును అనుకరించుచు ఈ ఆచారములలో బంధీ అగుచున్నారు." (ఖుత్బా జుమా 15 జనవరి 2010)

సోదరీమణులారా! విశ్వాసులు **"హుమ్ అనిల్లఘ్వి ముఅరిజూన్"** (అల్ ముమినూన్:4) అనగా విశ్వాసులు వృథా పనుల నుండి దూరముందురు. వృథా చేయుట, పనికి మాలిన పనులు, అన్యారాధన ఆచారములు ఒక విశ్వాసి స్థాయికి తగ్గవు. అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిర్ణయించిన ఆచారములే మనకు తగినవి. ఈ శుభ సందర్భమున ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సున్నత్, హ్రజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆదేశముల ప్రకారము సూచించబడినవో వాటిని నిష్పాపరత, స్వచ్ఛమైన సత్యముతో కూడిన సరిసమానమైన వివాహ సంబంధమును ఎన్నుకోవలెను. మహెర్ నగదును నిర్ణయించుకొనుట, ఒప్పుకోలు తరువాత నికాహ్ ప్రకటన, వివాహ వేడుకలో పవిత్ర పాటలు లేదా డప్పు వాయించుట, వలీమా విందు చాలా సాదరంగా నిర్వహించుకోవలెను. హ్రజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహ్మహుల్లాహ్ ఇట్లనిరి. "వివాహములో డంపు ఎంతైనా వాయించవచ్చును. ఆటంకమేమి లేదు. ....కాని ఇటువంటి సందర్భమున అసమంజసమైన ఆచారములు పాటించకూడదు."

(మజ్లిసె ఇర్ఫాన్ ముద్రణ లజ్న ఇమాఇల్లాహ్ కరాచి పుట 134)

ఈ అనుమతికి హద్దులు నిర్ణయించుచు హ్రజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. "కొన్ని సార్లు పనికిమాలిన మ్యూజిక్ లేదా పాటలు పెట్టుకొని నృత్యము చేస్తుంటారు.... సమీప బంధువులు ఇందులో పాల్గొంటారు. దీనిని ఎట్టి పరిస్థితిలోను అనుమతించరాదు....కొందరు అతిథులందరిని పంపించిన తరువాత తమ సమీప బంధువులతో కలిసి విడిగా కార్యక్రమము నిర్వహించుకుంటారు. అప్పుడు ఇటువంటి సిగ్గుమాలిన పనులు చేస్తుంటారు....ఎంత అసభ్యకరంగా యుండువనగా వాటిని భరించరాదు."

(ఖుత్బాతె మస్రూర్ సంపుటి 3 పుట 687,688)

**(రాబోవు సంచికలో చదువుము. )**

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 3. Thursday, 10 MAY 2018 Issue No. 19

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadrqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

# దురాచారముల వ్యతిరేక ఉద్యమము లో అహ్మదియ్యా తల్లుల బాధ్యతలు

**ఉపన్యాసకురాలు : గౌ॥ అమతుల్ వసీ షుమాయిల ఖాదియాన్**

అనగా వారి వద్ద నున్న తౌరాత్, బైబిల్ నందు లిఖింపబడిన ఈ ప్రవక్త, నిరక్షరాస్యుడైన సందేశహరునిని విశ్వసింతురు. అతడు వారికి సత్కర్మలను ఆజ్ఞాపించి, వారిని దుష్కర్మల నుండి ఆపును. వారి కొరకు పరిశుద్ధ వస్తువులను ధర్మబద్దమని నిర్ణయించును. వారికి అపరిశుద్ధ వస్తువులను ధర్మబద్ధము కావని నిర్ణయించును. వారిపై పడియున్న వారి బరువులు, బంధములను వారి నుండి దింపివేయును. కనుక అతనిని విశ్వసించు వారు, అతనిని గౌరవించువారు, అతనిని సహకరించువారు, అతనితో దింపబడిన తేజస్సును అనుసరించువారు, వీరే జయమును పొందువారు. (అల్ ఆరాఫ్:51)

నా ప్రియమైన సోదరీమణులారా, ముహమ్మదీయ మసీహ్ వృక్షపు సశ్యశాలమైన శాఖలారా!

అస్సలాము అలైకుమ్ వరహ్మతుల్లాహి వబలరాతుహు.

జాతుల ప్రత్యేకత వారి ఆచారములతో ముడిపడియున్నది. జీవన శైలి కావచ్చును, కలిసే పద్ధతులు, సంతోషము, దుఃఖమును జరుపుకునే పద్ధతులు కావచ్చును లేదా వాటికి సంబంధించిన పరస్పర ఆశలు, మానవుని నాగకరికత ఆచారముల వల్లనే కొనసాగుచున్నవి. కాని ఈ ఆచారములు ఎక్కడి నుండి వెలువడినవి? ఏ ఆచారమును మనము పాటించవచ్చును, దేనిని మనము రద్దు చేయవలెను?

అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో మానవ జన్మ, నాగరికత అభివృద్ధికి తినాయి, సీనీన్ పర్వతము, శాంతి నిలయమైన నగరమును సాక్ష్యముగా తెలిపి ఒకే వాక్యములో ఉత్తమోత్తమ స్థితి నుండి అధమ స్థాయి వరకు గల ప్రయాణమును తెలిపెను. అనగా ఆదమ్ ప్రాథమిక శాసనము నుండి ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపూర్ణ శాసనము అల్లాహ్ తఆలా తమ ప్రవక్తల పద్ధతి ప్రకారము ద్వారా మానవులకు ఒక పవిత్ర జీవిత పద్ధతి బోధించెను. కాని వెంటనే దురదృష్టవశాత్తు ప్రతి కాలములో అతన్ని అధమ స్థాయికి దిగజార్చెను. ఆదమ్ కాలములో నికాహ్, సమాధి చేయు పద్ధతి నేర్పించెను. అప్పుడే జన్మించిన శిశువుకు సున్తీ చేయాలనే పద్ధతి ఇబ్రాహీమ్ అలైహిస్సలాంనకు ఆదేశించెను. శాసనమును సంపూర్ణము చేయవలసి వచ్చిన సమయము వచ్చినప్పుడు అరబ్ నిరక్షరాస్య ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా జీవన శైలి గూర్చి మార్గదర్శకాలను నియమించెను. ఇలా ప్రళయ దినము వరకు పవిత్ర, ఆమోదయోగ్య ఆచారములను స్థాపించెను.

దీనికి విరుద్ధముగా దురాచములను అల్లాహ్ తఆలా "**జబదర్రాబియ**" అని నిర్ణయించెను. అనగా నీటిపై వచ్చే మలిన నురుగు. తాత్కాలిక విజయము పొందినట్లు కనిపించినా తుదకు అదృశ్యమైపోవును. నురుగు రూపంలో ఏర్పడే మైలము, మసిని కంసాలి బంగారము నుండి తొలగించి బంగారమును అచ్చమైనదిగా చేయును. మరల యాసీన్ అధ్యాయములో ఇట్లనెను. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణ ఎటువంటి జాతిలో జరిగినదనగా వారి మెడలలో వివిధ నిరాధార ఆచారముల భారములు పడియుండెను. ఇట్లనెను. --- (యాసీన్:9)

వారి మెడలు ఎంతగా సక్కగా యుండెననగా వారు నిలబడి యున్న భూమిని కూడ చూడలేకుండిరి. దయాసాగరుడైన హ్జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మానవ సహజత్వమును ప్రతి మలినము నుండి పవిత్రము చేసెను. స్వచ్ఛమైన దైవ ఏకత్వమును స్థాపించిరి. కనుక మానవ జాతికి స్వాతంత్ర్యము ప్రసాదించిరి. "అన్నిటికంటే గొప్ప బోధన అల్లాహ్ తఆలా శాసనము. అన్నిటికంటే ఉత్తతమైన మార్గదర్శనము ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పద్ధతి. అతి ఘోరమైన దుష్టత్వము నా సున్నత్‌ను వీడి ప్రజలు సృష్టించుకున్న క్రొత్త ఆచారములు, దురాచారములు. ప్రతి క్రొత్త ఆచారము, దురాచారము దుర్మార్గము. ప్రతి దుర్మార్గము నరకమునకు దీరి తీయును." (సునన్ కితాబ్ అస్సలాతుల్ ఈద్దైన్ బాబ్ కైఫల్ ఖుత్బా)

హజ్జతుల్ విదా (చివరి హజ్) సందర్భమున "**అల్‌యౌమ అక్మల్తు లకుమ్ దీనకుమ్**" అను గొప్ప శుభవార్త వినిపించి వెంటనే అల్లాహ్ తఆలాను సాక్షిగా చేసి ఇట్లు ప్రకటించెను.

"వినుము! మూర్ఖత్వ కాలము నాటి ప్రతి విషయము నా పాదముల క్రింద రుద్దీ వేయబడెను"

(సహీ ముస్లిం సంపుటి 6 కితాబుల్ హజ్ పుట 121)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"సత్కర్మల బదులు కొన్ని దురాచారములు ఏర్పడినవి. అందుకే ఏ పని అయినా లేదా మాట అల్లాహ్ తఆలా ఆదేశములు, దైవ ప్రవక్త ఆదేశమునకు వరుద్ధముగా యున్నచో ఆయా దురాచారములను తుదిముట్టించవలెను. మనము ముస్లిములనబడినప్పుడు మన మాటలు, పనులు అల్లాహ్ తఆలా ఇష్ట ప్రకారముండుట ఎంతో అనివార్యము. అలాంటప్పుడు మనము ప్రపంచముతో ఎందుకు భయపడవలెను ? అల్లాహ్ తఆలా, అతని ప్రవక్తకు విరుద్ధముగా యున్న విషయమును మనము దూరము చేయవలెను, దానిని విడిచి పెట్టవలెను. అల్లాహ్ తఆలా నిర్ణయించిన హద్దులలో యున్న లేదా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశములకు అనుగుణముగా వాటిని ఆచరించవలెను. సున్నత్‌ను జీవింపజేయవలెను." (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 49)

సోదరీమణులారా!

ఇస్లాం శాసనమునకు మూడు ప్రాథమిక సూత్రములు గలవు. అనగా పవిత్ర ఖుర్ఆన్, హదీస్, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పద్ధతి. ఈ కాలము ప్రకారము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం

**(10వ పేజిలో చదువుము. )**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz